స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 సంచిక 100 | హైదరాబాద్ | బుధవారం 18-4-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

భారతదేశంలో 336.53 మిలియన్ల పశుగణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఆర్థిక గణాంక డైరెక్టరేటు కార్యాలయంనుంచి అందిన 1961 సంవత్సరపు లెక్కలనుబట్టి భారతదేశంలో మొత్తం 336.53 మిలియన్ల పశువులున్నాయని తెలుస్తున్నది. 1956 లో వీటి సంఖ్య 303.50 మిలియన్లు మాత్రమే. అంటే గత అయిదు సంవత్సరాలలో పశువుల సంఖ్య 9.6 శాతం పెరిగింది.

ముగద గ్రామంలో 174 యిండ్లు పరశురామప్రీతి: ఒక స్త్రీ మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 17

శ్రీకాకుళంజిల్లా పాతపట్నం తాలూకా ముగద గ్రామంలో ఏప్రిల్ 15 న చివ్వటుకొని 174 యిండ్లు పరశురామ ప్రీతియినవని యిచటి పోలీసు కేంద్ర కార్యాలయానికి సమాచార మందింది. ఒక స్త్రీ ఒళ్ళుకాలి దుర్మరణం చెందినదనీ, ఒక ఆవు దూడ కూడా అగ్నిహాహుతైందని ఆ సమాచారంలో యుంది.

మూడవ లోకసభ స్పీకర్‌గా సర్దార్ హుకుంసింగ్ ఎన్నిక

డా॥ రామకృష్ణరావును ఇబ్బందిపెట్టాలని లేదు

చిత్తూరులోకసభా స్థానానికి ఆయనను నిర్ణయిస్తారా అన్నప్రశ్నకు శ్రీసంజీవరెడ్డి జవాబు

హైద్రాబాద్, ఏప్రిల్ 17

చిత్తూరు లోకసభ స్థానానికి కాంగ్రెసు విజయం సాధించడం తప్పనిసరియేగాని డా॥ బి. రామకృష్ణ రావంతటి వ్యక్తిని ఆ ఉపఎన్నికలో నిలిపి ఇబ్బందిపెట్టడం నాకిష్టంలేదని నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ బిహార్ గవర్నర్‌పదవి స్వీకరించ మండడముతో చిత్తూరు లోకసభా స్థానం ఖాళీఅవుతున్నది.

నిన్న నగరానికి చేరిన డా॥ రామకృష్ణరావు తాను లోకసభకు ఎన్నికకావాలనుకుంటున్నానని అందువల్లనే ఆ విషయం తెలుపగా శ్రీ నెహ్రూ తనను గవర్నరు బాధ్యతల నుండి విడిచిపుచ్చారని పేర్కొని ఉన్నారు.

"డా॥ రామకృష్ణరావు సమర్థులు. మేధావులు- ఆయన ఎక్కడ ఉన్నా ఆంధ్ర ప్రదేశ్ గౌరవనీయ నాయకుడుగా పరిగణింపబడతారు, ఆయన విషయం ప్రధానినెహ్రూతోమరలా బహద్దర్ శాస్త్రితోను సహజంగా చర్చిస్తాం. ఏమయినా చిత్తూరు ఉపఎన్నికకు నిలిపి ఆయనను ఇబ్బందిపెట్టాలని మాకులేదు. కాని ఆయనకోసం ఒక ఖాళీ ఏర్పరచడం బ్రహ్మాండ మేమీ కాదు" అని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

శ్రీ సంజీవరెడ్డి తాను కర్నూలు వెళ్ళేలోగా డా॥ రామకృష్ణరావును కలియగలవని సూచించారు. శ్రీ సంజీవరెడ్డి 21న కర్నూలువెళ్ళి అక్కడి నుండి శ్రీశైలం వెళుతారు. తన నియోజక వర్గంలో కూడా నాల్గు దినాలుగడిపి తిరిగి 27న హైద్రాబాద్ వస్తారు.

తనపదవీ విరమణపై

డా॥ రామకృష్ణరావు వివరణ

ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా పదవీ విరమణచేసిన డా॥ బూర్గుల రామకృష్ణరావు నిన్న ఇచటికి విచ్చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీంసేన్‌సచార్, రివెన్యూమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి, హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ వాసుదేవరావు తదితరులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వారికి ఘనమయిన స్వాగతమిచ్చారు.

భవిష్యత్ కార్యక్రమాన్ని గూర్చి డా॥ రామకృష్ణరావును విలేఖరులు ప్రశ్నించగా గవర్నర్‌గా యింకొక 3 సంవత్సరాలు కొనసాగుటకు విలువాన్న లోకసభకు యెన్నిక కావాలను ఉద్దేశాన్ని శ్రీ నెహ్రూకు తెలిపినందున వారు గవర్నర్ పదవి నుండి విముక్తి పొందించారని చెప్పారు.

మాజీ లోకసభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్‌ను గవర్నర్‌గా నియమించినందున ఆంధ్ర ప్రదేశ్ లోకసభకు చిత్తూరు నుండి పోటీ చేయాలో లేదో కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డితో మాట్లాడినతర్వాత తెలిపోతుందని వారు తెలిపారు.

శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీనుండి నేడు యిచటికి వచ్చారు.

చిత్తూరు ఉపఎన్నికలో స్వతంత్ర పార్టీ వాయకుడు శ్రీ ఎన్. జి-రంగా పోటీచేయాలని ఆ పార్టీ ఇది వరకే తీర్మానించింది.

మహబూబ్ నగర్‌లో ఆర్టు-సైన్స్ కాలేజి

స్థాపనకు పనికై పౌరుల కమిటీ ఏర్పాటు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17

మహబూబ్‌నగర్‌లో ఆర్టు-సైన్సు కళాశాలను స్థాపించే ఉద్దేశంతో ప్రముఖ విద్యావేత్తలు, పౌరులతో ఒక కమిటీ ఏర్పాటుఅయింది.

జిల్లా కేంద్రమైన మహబూబ్‌నగర్‌లో కాలేజి అవశ్యకతపై ఇదివరకే ప్రభుత్వానికి అభ్యర్థనలు పంపబడ్డాయి.

సిలోన్-చైనా వ్యాపార ఒప్పందం

85 వేల టన్నుల బియ్యాన్ని సరఫరాచేయుటకు చైనా హామీ

కొలంబో, ఏప్రిల్ 17

చైనా ఆహారోత్పత్తి ఈపుడు తగ్గినదని వార్తలు వస్తున్నా సిలోన్‌తో చేసుకున్న రబ్బరు బియ్యపు ఒప్పందాన్ని అనుసరించి సిలోన్‌కు చైనా బియ్యాన్ని సరఫరా చేయనున్నటులు హామీఇవ్వబడింది.

రానున్న ఆరునెలలలోగా యీ ఒప్పందాన్ని అనుసరించి 85 వేల టన్నుల బియ్యాన్ని చైనా సిలోన్‌కు ఎగుమతి చేయాల్సి ఉన్నది. సిలోన్ చైనాకు 81 వేల మెట్రిక్ టన్నుల రబ్బరును తమ్మి చైనాకుండి 200800 భారీటన్నుల బియ్యాన్ని కొనవున్నది.

1960తో పోల్చిచూస్తే గతసంవత్సరం చైనాతో సిలోన్ వ్యాపారము తగ్గిపోయింది.

శ్రీ బ్రిజ్‌లాల్ బియానీ

స్వతంత్ర పార్టీలో చేరరట

వాగ్పూర్, ఏప్రిల్ 17

ప్రత్యేక విదర్భకై ఆందోళన సాగిస్తున్న నాగ విదర్భ ఆందోళన సమితికి యీమధ్య రాజీనామాయిచ్చిన బ్రిజ్‌లాల్ బియానీ స్వతంత్ర పార్టీలో, లేక యితర రాజకీయపార్టీలలోచేరుట లేదని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరుచున్నారా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు యింకొట్టి నిర్ణయానికి రాలేదన్నారు. 2, 3 నెలలు విశ్రాంతి తీసుకొని ఆ తర్వాత యే పార్టీలో చేరేది నిర్ణయించుకుంటారట.

ప్రత్యేక రాష్ట్ర నిర్మాణవిషయమై మాట్లాడుచు తిరిగి రాష్ట్రాల పునర్విభజన జరిగితే తప్ప అట్టిది సాధ్యపడేలా లేదన్నారు.

శ్రీ సంజీవయ్య విషయం సమస్యయే కాదు

కొందరు ప్రయోజనపరులు దాన్ని కొనసాగిస్తున్నారని శ్రీ సంజీవరెడ్డి

హైద్రాబాదు, ఏప్రిల్ 17

మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య రాష్ట్ర మంత్రివర్గంలో చేరే విషయమై నేడు విలేఖరులు వేసిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖాముఖి సమాధానం చెప్పారు.

ఈ విషయంలో ఏమీ ప్రశ్నించవద్దనీ తానేమీ ఢిల్లీలో యీసమస్య చర్చించలేదనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు. నిజానికి యీ విషయము ఇప్పుడు మళ్ళీ హైద్రాబాద్ వచ్చిన తర్వాతనే జ్ఞాపకం చేశారు, శ్రీ సంజీవయ్య ఇంకా ఢిల్లీలో ఉన్నట్లుకూడా నాకు తెలియదుఅని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలో చేరడం చేరకపోవడం ఒకప మస్యకానేకాదని యీ సమస్య కొందరు ప్రయోజనపరులు ఇంకా కొనసాగిస్తున్నారని తాను చేయగలిగిందెమిలేదని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

కొల్లాపూరంలో కాగితపు గుజ్జు ఫ్యాక్టరి స్థాపనావకాశం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17

రోజుకు 10 టన్నుల కాగితము గుజ్జును తయారు చేయు మిల్లును మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురము తాలూకాలో ఏర్పాటు చేయు విషయమై జిల్లా పారిశ్రామిక వేత్తలు చర్చిస్తున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాకొల్లాపూర్ అచ్చంపేట తాలూకా అడవులలో వెదురు, యితర మృదువు కర్రలు అధికముగా లభిస్తుంది. 10 టన్నులఉత్పత్తి శక్తి గల మిల్లును ప్రారంభించిన 600 మందికి ఉద్యోగం కూడ లభిస్తుంది.

రాష్ట్రప్రభుత్వ సహాయములేకున్న ఫ్యాక్టరీ నారంభించుట కష్టమే. కనుక జిల్లా పరిషత్తు యీవిషయమై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి యేదో ఒక నిర్ణయం చేయుటకుద్దేశించింది.

లోకసభలో పి. ఎస్.పి. వర్గం

నాయకుడుగా శ్రీ సురేంద్రనాథ్ ద్వివేదీ ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

లోకసభ. రాజ్యసభ ప్రజాసోషలిస్టు పార్టీ వర్గ నాయకులుగ శ్రీ సురేంద్ర నాథ్ ద్వివేదీ, శ్రీ గంగాశరణ్ సిన్హా యెన్నికయ్యారు.

లోకసభ ఉపనాయకుని యెన్నిక తర్వాత జరుగుతుంది. రాజ్యసభ ఉపనాయకత్వానికి శ్రీ రోహిత్ దావే యెన్నికయ్యారు. పి. ఎస్. పి సభ్యులు లోకసభలో 12 గురు, రాజ్యసభలో 12 గురు ఉన్నారు.

సిరియా నూతన ప్రభుత్వం

డా॥ బషీర్ ప్రధానిగా ఏర్పాటు

అమ్మాన్, ఏప్రిల్ 17

సిరియాలో అహ్మద్ బషీర్ అధ్యక్ష ప్రధానిగా గతరాత్రి నూతన ప్రభుత్వం ఏర్పడినట్లు అమ్మాన్ రేడియో ప్రకటించింది.

డా॥ బషీర్ మంత్రివర్గంలో యీ దిగువ వారున్నారు:

రషీద్ బర్మడా-డిప్యూటీ ప్రధాని విద్యా సాంస్కృతిక వ్యవహారాలు, వ్యవసాయ శాఖలు; అహ్మద్‌బద్దుల్ కరీం - సాంఘికసంక్షేమము, కార్మిక, వ్యవసాయ సంస్కరణల శాఖలు; రియాద్ మైదానీ - స్థానికప్రభుత్వం, ఆహారశాఖలు; అదనాన్ ఎల్.అజ్జారీ- విదేశాంగశాఖ; రషీద్ ఎ హ్మద్ దాన్యాయశాఖ; జార్జిజోరీ- ఆర్థికశాఖ, మార్చి 28 న పదవీచ్యుతమైన మంత్రివర్గంలో రషీద్ బర్మడా రక్షణ విద్యాశాఖల మంత్రిగా ఉండేవాడు.

కోసరం ఇచ్చే స్కాలర్‌షిప్పు నిమిత్తం శ్రీ ఎమ్. సి. వాయర్ ఎన్నికయ్యారు.

ఈ స్కాలర్ షిప్పులను కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతికవ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్నది.

ప్రధాని శ్రీ నెహ్రూ, యితర ప్రతిపక్ష నాయకుల అభినందన

మాజీసభాపతులు నెలకొల్పిన సంప్రదాయాలను' విధానాలను పాటిస్తానని నూతనసభాపతి హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

మూడవ లోకసభ అధ్యక్షుడుగా సర్దార్ హుకుంసింగ్ నేడు యేకగ్రీవంగా యెన్నికయ్యారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా సర్దార్ జీ పేరును ప్రతిపాదించగా సమాచారమంత్రి డా॥ గోపాల్ రెడ్డి బలపరచారు.

సభాపతి ఎన్నికను నిర్వహించిన తాత్కాలిక సభాపతి సేట్ గోవిందదాస్ సర్దార్ హుకుంసింగ్ యెన్నికను ప్రకటించగానే సభ్యులందరూ హర్షధ్వానాలు చేశారు.

సభా నాయకుడు శ్రీ నెహ్రూ ప్రప్రథమంగా సర్దార్ జీని అభినందించారు భారత ప్రజలకు ప్రాతినిధ్యం వహించు లోకసభా సభ్యులందరికీ ప్రాతినిధ్యం వహించునట్టి సభాపతిపదవికి సర్దార్ హుకుంసింగ్ ఎన్నిక కావటం గొప్ప విశేషమని శ్రీ నెహ్రూ అన్నారు.

వ్యక్తిగత, జాతీయ స్వాతంత్ర్య ఉద్యమాన్ని శ్రీ నెహ్రూ పునస్మరణచేసి "సభాపతిగ మీరు అట్టిస్వాతంత్ర్యాన్ని పరిరక్షించాల్సిన వారని, అట్టిరక్షణను మేము మీనుండి ఆశిస్తున్నామని" అన్నాడు.

ప్రతిపక్షాల నాయకులు గూడా సర్దార్ హుకుంసింగ్‌ను అభినందించారు. లోకసభ ఉపాధ్యక్షులుగా సర్దార్ హుకుంసింగ్ ప్రదర్శించిన న్యాయబుద్ధి, నిష్పక్షపాతవైఖరిని ప్రశంసిస్తూ ప్రతిపక్షీయుల హక్కులను పరిరక్షించగలరనే ఆశాభావాన్ని వారు వ్యక్తంచేశారు.

సభాపతి యెన్నిక విషయంలో ప్రతిపక్షాలను సంప్రదించనందుకు మాత్రం కమ్యూనిస్టువర్గ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అసంతృప్తిని వెల్లడించాడు.

వివిధ పార్టీల నాయకుల ప్రశంసలకు సర్దార్ హుకుంసింగ్ జవాబిస్తూ తనను యేకగ్రీవంగా యెన్నుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు.

ప్రతి పక్షీయులవట్ల సామ భేదాలతోనే ప్రవర్తిస్తానని సర్దార్ జీ హామీయిస్తూ ప్రజాస్వామ్యరీతి పార్టీ ప్రవర్తన నిర్ణయాలు తీసుకోవాల్సి వుంటుందని తేలకపోతే యే పనీయూ సాగదని అన్నారు

మెజార్టీ పార్టీ అంతిమ నిర్ణయము చేయగలిగినప్పటికి సమస్యలపై చర్చ తదితర ప్రజాస్వామ్యసంప్రదాయాలు పాటించబడవలసిందేనని, తత్ప్రకారమే కార్యక్రమాన్ని నిర్వహిస్తానని నూతన సభాపతి హామీ యిచ్చారు.

మాజీ సభాపతులు నెలకొల్పిన సంప్రదాయాలను, విధానాలను పాటిస్తానని కూడ వారు హామీ ఇచ్చారు

లోకసభ సభ్యులచే విందు

పార్లమెంటు భవనం పచ్చికబయలులో నూతన సభాపతి సర్దార్ హుకుంసింగు గౌరవార్థం నేటి సాయంత్రం లోకసభ సభ్యులు విందుచేశారు. రాజ్యసభ సభ్యులుకూడ ఈవిందులో పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ వీరుల సంపుటము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధ్వర్యమున ప్రచురణ

హైద్రాబాదు, ఏప్రిల్ 17

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వ్యక్తుల సంగ్రహ జీవితాల సంపుటమును ప్రచురించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత తీసుకున్నది. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రకుఇది ఒక అనుబంధంగా ప్రచురింపబడును. సాంఘిక, విద్యారంగములందు కృషిచేసి జాతీయ చైతన్యాన్ని కలిగించినవారి సంగ్రహ జీవిత చరిత్రలను గూడ యీ సంపుటములో చేరుస్తారు. ఈ విషయమై డి.సి.సి.లు సమాచారాన్ని సేకరించి కృష్ణాచార్యులుకు (8-4-240, శాంతి గూడ, హైదరాబాదు)కి 1962 జూలైలోగా చేరునట్లు పంపాలి ఎ.పి.సి.సి కోరింది.

మాల్టాలో కర్ఫ్యూ విధింపు

మాల్టా (పశ్చిమ బెంగాల్) ఏప్రిల్ 17

గతరాత్రి మాల్టాలో రెండువర్గాల మధ్య ఘర్షణ జరిగినందున నేటినుండి మూడురోజుల వరకు రాత్రి వేళల కర్ఫ్యూ విధించబడింది.

పెక్కుచోట్ల దుకాణాలపై దాడి జరిగింది. కొన్ని దుకాణాలను దోచారుకూడా. శాంతిపాడనష్టమేమీ జరుగలేదు, పోలీసు కట్టుదిట్టమైన యేర్పాటుచేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చింది

మర్షణకు కారణమేమిటో విచారింపబడుచున్నది.

సంపూర్ణ నిరాయుధీకరణపై రష్యా- అమెరికా తీర్మానం

17 దేశాల సమావేశంలో దాదాపు పూర్తిగా ఆమోదం

జెనీవా, ఏప్రిల్ 17

సంపూర్ణ నిరాయుధీకరణపై రష్యా, అమెరికా ముసాయిదా తీర్మానాన్ని 17 దేశాల నిరాయుధీకరణ సమావేశం ఆమోదించింది. ముసాయిదాలోని ఒక ప్యారాగ్రాఫ్ మరియు కొన్ని పదాలను మాత్రం అంగీకరించలేదు. ప్రాక్పశ్చిమ దేశాలు ఒకముఖ్యమైన తీర్మానాన్ని దాదాపు సంపూర్ణంగా అంగీకరించుట ప్రపంచ యుద్ధానంతరం యిదే ప్రథమం.

నాగార్జునసాగర్ ప్రాంతము రైతులలో ఆర్థిక సర్వే

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అంగీకారం

హైద్రాబాద్, ఏప్రిల్ 17

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంత రైతుల పరపతి అవసరాలను గూర్చి ప్రత్యేక ఆర్థికసర్వే జరుపుటకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అంగీకరించిందని తెలిసింది.

త్వరలో ప్రారంభమగు యీ సర్వేలో రాష్ట్ర సహకార శాఖ, భూమి తనఖా బ్యాంక్ చేరుతాయి.

మూసీ ప్రాజెక్టు ప్రాంతంలో యిట్టి సర్వే యింతవరకే చేయబడింది.

కాంగ్రెసు కమిటీల అధ్యక్షుల ప్రతిపత్తి

పెంచబడాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయం

హైద్రాబాద్, ఏప్రిల్ 17

పి. సి.సి. అధ్యక్షుని ప్రతిపత్తి మంత్రిమండలి సభ్యుని స్థాయితో సమానముగా ఉండాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి నేడు అభిప్రాయ పడినారు.

ఢిల్లీలో వాలుగు రోజులు గడిపి నేటి ఉదయము ఇక్కడికి వచ్చిన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పాలసీకి సంబంధించిన అన్ని విషయాలలో కొనసకు సాధారణ పరిపాలనా అంశాలగూర్చి గూడా పి. సి. సి. అధ్యక్షుడు అతని కార్యవర్గములో సంప్రదించాలని అన్నారు. ఐతే పరిపాలనా వ్యవహారాలలో పి. సి. సి. జోక్యము ఉండరాదన్నారు.

పి. పి. పి. అధ్యక్షులు కార్యవర్గం ప్రభుత్వ విధానాలకు సంబంధించిన పూర్తి విజ్ఞానాన్ని కలిగి ఉండాలని మండల, తాలూకా, జిల్లాస్థాయిలలోని కాంగ్రెసు కమిటీల అధ్యక్షుల ప్రతిపత్తి విగూడా పెంచాలని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

"కాంగ్రెసు కమిటీలు ఉంటేనే మేము ఉండేది. అంతమాత్రాన నేను మంత్రి మండలి సభ్యుల విలువ తగ్గిస్తున్నానని కాదు. నా అభిప్రాయము కాంగ్రెసు సంస్థకు ఎక్కువ ప్రాధాన్యము ఇవ్వాలనే. దీనికి నాసహచరులుగూడా అంగీకరిస్తారని ఆశిస్తాను" అని అన్నారు కాంగ్రెసు అధ్యక్షులు.

ఇట్టి అభిప్రాయములోనే పి. సి. సి. మరియు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గాలు సమిష్టిగా సమావేశమవుతూ ఉండాలని తాము భావించామని ఒక తరవ ఏదైనా నిర్ణయానికి వచ్చిన తరువాత తిరిగి దానిని గూర్చి ఈ ఉభయ కార్యవర్గాలలో భేదాభిప్రాయాలుండరాదని వీరన్నారు.

విజయవాడ దక్షిణ అసెంబ్లీనియోజకవర్గమునుండి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి గెలువడముపై శ్రీ సంజీవరెడ్డి తమ సంతోషాన్ని వ్యక్తము చేశారు. కమ్యూనిస్టుపార్టీ ఈ నియోజకవర్గమునుండి బలమైన అభ్యర్థిని నిలిపినందున కాంగ్రెసు విజయాన్నిగూర్చి తమకు కొంత అనుమానముండెనని కాని శ్రీ బి. బ్రహ్మయ్య అతని అనుచరుల విశ్రాంతి లేకుండని కృషివల్ల ఈ విజయము సంభవమైందని అన్నారు శ్రీ సంజీవరెడ్డి. కాంగ్రెసువాదులు ఇకముందుగూడా ఏ అంశములోనైనా ఐక్యంగా వ్యక్తిగత విభేదాలు మాని కృషి చేయాలన్నారు.

ఢిల్లీలో సన్మానం

ఢిల్లీ పి. సి. సి. శ్రీ సంజీవరెడ్డికి ఈ మధ్య సన్మానము చేసినప్పుడు గూడా కాంగ్రెసు సంస్థకు ఎక్కువ అధికారాలివ్వబడింది కొన్నాళ్ళయి కేవలం కాంగ్రెస్ సంస్థను నడుపడానికి ఎవరూముందుకు రాకపోవచ్చునని కాంగ్రెసు సంస్థలో ఉండి పనిచేయడమువల్ల తగు అధికారము ఉండదనే పలువురు కాంగ్రెసువాదులు పి. సి. సి. అధ్యక్షతతన్నా ఏ డిప్యూటీమంత్రి పదవి బహాపరేవని భావిస్తున్నారని సూచించారు. కాంగ్రెసు కమిటీలను బలపరచవలసిన అవశ్యకతను పేర్కొన్నారు.

పి. సి. సి. అధ్యక్షునిగా శ్రీ బ్రహ్మయ్య

ఏకగ్రీవంగా ఎన్నుకోబడే అవకాశం

హైద్రాబాద్, ఏప్రిల్ 17

నూతన కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రఖ్యాత కాంగ్రెస్‌వాది గొట్టిపాటి బ్రహ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉన్నది.

పి. సి. సి. అధ్యక్షతకు ఇంతవరకు మరెవరిపేరు సూచింపబడలేదు. రేపు గాంధీభవనములో పి. సి. సి. అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది.

గొట్టిపాటి బ్రహ్మయ్య ఇంతవరకు విజయవాడలోఉండి అక్కడ జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషిచేసి హైద్రాబాద్‌కు తిరిగివచ్చారు.

భారతదేశాన్ని ఆరోపిస్తూ ఖట్మాండులో అధికారపత్రం

మహేంద్ర రాక సందర్భంగానే విడుదల చేసినందుకు ఢిల్లీ వర్గాల ఆశ్చర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

నేపాల్ రాజు మహేంద్ర భారత ప్రధాని శ్రీ నెహ్రూతో చర్చలు జరిపేందుకు భారతదేశానికి రానున్న యీ సమయంలో నేపాల్ ప్రభుత్వము భారతదేశంపై ఆరోపణలుచేస్తూ ఖట్మాండులో ఒక అధికార పత్రాన్ని విడుదల చేయుటవల్ల ఢిల్లీ వర్గాలు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చినవి.

అధికార పత్రాన్ని విడుదల చేయుటకు కారకులెవరో తెలియలేదు. మహేంద్ర భారతదేశానికి ప్రయాణమగుటకుపూర్వం ఒక సందేశంద్వారా తన భారతదేశ దర్శనవల్ల రెండు దేశాలమధ్య ఉన్న విభేదాలు తొలగిపోగలవని ప్రకటించిన 24 గంటలలో అధికారపత్రము విడుదలయింది. శ్రీ నెహ్రూ యీ మధ్య చేసిన ప్రకటన ప్రపంచశాంతికే భంగకరంగావుందని ఆ పత్రంలోవుంది. నేపాల్ ప్రభుత్వ వ్యతిరేకులకు భారతదేశము స్థావరమైందని ఆపత్రంలో ఆరోపించబడినది.

మహేంద్రరాజు రేపు న్యూఢిల్లీ రానున్నారు.

భారతదేశంఅంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించిందని కూడ ఆ పత్రములో ఆరోపించబడినది. భారతదేశం నేపాల్ ప్రభుత్వ వ్యతిరేకులకుఆయుధాలనుకూడఅందజేసిందనిఅందున్నది

నేపాల్ ప్రభుత్వం భారతదేశాన్ని అధికారికంగా ఆరోపించుట యిదే ప్రథమం.

భారతదేశంలోని పోర్చుగీసు ఖైదీలు

మార్మగోవా నుండి నౌకలలో తీసుకపోవచ్చని పోర్చుగీసుకు భారత ప్రభుత్వ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

గోవా, డామన్, డయ్యూలలోని పోర్చుగీసు ఖైదీలను తీసుక వెళ్లుటకు పోర్చుగీసు నౌకలు మార్మగోవాకు రావచ్చునని భారత ప్రభుత్వం పోర్చుగీసు ప్రభుత్వానికి తెలియజేసింది.

గోవానుండి ఖైదీలను విమానాల ద్వారా కరాచీ చేర్చి అచటి నుండి నౌకలలో పోర్చుగీసుకు చేరవేయుయేర్పాట్లుచేసినట్లు యింతవరకుపోర్చుగీసు తెలిపింది.

గోవా నుండి యే నౌకల ద్వారా ఖైదీలను తరలించిన వారితో పాటు వారి సామానులను కూడ సులభంగా తీసుక వెళ్ళుటకు వీలుంటుందని విమానాల ద్వారా యిబ్బందియే కలుగుతుందని విదేశీయాంగ శాఖ ప్రతినిధి ఒకరన్నారు.

4999 మంది పోర్చుగీసుసివిలియన్లు, సైనికులు గోవా, డామన్, డయ్యూలలో నున్నారు.

పోర్చుగీసు వలసల్లో నిర్బంధింపబడిన భారతీయులను, భారత దేశంలోని పోర్చుగీసు ఖైదీలను వరటాయించుకొనుటకు భారతదేశం అంగీకరించలేదు. పోర్చుగీసు వలసలలోని భారతీయులు చాలాకాలంనుండి శాంతియుతంగా వ్యాపారం సాగిస్తుంటున్నవారని, వారి పరటాయింపు ప్రశ్నే లేదని భారత దేశం తెలిపింది.

బార్‌దుబీ, దులియాజన్ ప్రాంతాలలో తుఫాను

4 గురిమృతి, 15 గురికి తీవ్రమైన గాయాలు

డిబ్రూగర్, ఏప్రిల్ 17

లఖింపూర్ జిల్లా బార్‌దుబీ పోలీస్ స్టేషన్ దులియాజన్ ప్రాంతాలకుచెందిన పెక్కుగ్రామాలకు నిన్న తుఫాను వల్ల విపరీతనష్టం కలిగింది.

ఇచటి కందిన సమాచార ప్రకారం తుఫానువలితంగా 4 గురుచనిపోయారు, మరో 15 గురికి తీవ్రంగా గాయాలు తగిలినవి.

ఎన్నో యిండ్ల కప్పులు యెగిరిపోయాయి, చెట్లు వేళ్ళతో కూలిపోయాయని అసమాచారంలో ఉంది.

నాంపురియాఅను గ్రామంలోపాఠశాలభవనం, మరొక 50 యిండ్లు నష్టపడినాయట

గోల్డ్‌కప్ హాకీ టోర్నమెంటులో సెంట్రల్ రైల్వే జట్టు గెలుపు

బొంబాయి, ఏప్రిల్ 17

గోల్డ్‌కప్ హాకీ టోర్నమెంటులో పంజాబ్ పోలీసుమెంట్రల్ రైల్వేజట్టు రెండుగోల్‌లతో ఓడించింది. పోలీసు జట్టు ఒక గోలు చేయగా రైల్వేజట్టు మూడు గోల్‌లు చేసింది.

డాక్టర్ ఎం. కె. పండిట్

ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజి మొహతెమీం ఉస్మానియా ఆసుపత్రి (వెస్టెండ్) ఇట్లు వ్రాయుచున్నారు. నేను గత కొలది దినములలో డాక్టర్ బుఖ్నాన్‌గారితో కలియుట తటస్థించినది. వారిచే నా కంటి పరీక్ష చేయించితిని. ఎందుకన నా కంటి అద్దముల వలన బాధచెందు చుంటిని. నా కంటి పరీక్ష చేసినందుకు గాను నాకు తృప్తికలిగి ఆనందము చేకూరినది. మంచిగా పరీక్షించిరి. వీరు కంటి పరీక్షలో చాలా నేర్పరి అనుటలో ఏలాంటి సందేహంలేదు. వారు రెఫ్రాక్షన్ టెస్టు (కంటి పరీక్ష చేయు పీకటి గది)లో చాలా నేర్పరి. నేను నా మిత్రులద్వారా వారి సంగతి విని నా వయస్సుకు అనువగు మంచి అద్దములు ఇవ్వగలరని నమ్మితిని నా నమ్మకము నిజమని రుజువైనది. వారు పరీక్షించి ఇచ్చిన అద్దములు ఇప్పుడు వాడుచున్నాను. చాలా నమ్మకమైనవి. నా కండ్ల కొరకు వారు ఇచ్చిన మలాము చాలా లాభకరమైనది. వీరి ప్రతి పని ప్రతిభావంతముగా ఉండునని నా అనుభవమువల్ల తెలుచున్నాను. వీరు తమ ప్రతిభతో చాలా కాలము ప్రజాసేవ చేయుదురు గాక యని దేవుని ప్రార్థిస్తున్నాను రెఫ్రాక్షన్ అనునది ఒకకళ, మరియు డాక్టర్ గారు ఈ కళలో అనుభవముగల ఉపాధ్యాయుడు.

సం॥ ఎం. కె. పండిట్,
(ఎం. ఎ. ఎం. ఆర్. సి. పి. డి. ఎం. టి. బి. డి.)
కాచీగూడ స్టేషన్‌రోడ్,
హైద్రాబాద్.

అమ్మకమునకు

1954 మోడల్ ల్యాండ్ రోవర్ కారును వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ లిమిటెడ్ అజమాబాద్ - హైద్రాబాద్-20. యందు పనిరోజులలో ఉ॥ 8.00 నుండి సా॥ 4-00 మధ్యన తనిఖీ చేసుకోవచ్చును. దరఖాస్తులు కంపెనీ అడ్రసుకు సీల్డు కవర్లలో వుంచి పైన "ల్యాండ్ రోవర్ APO: 9288 టెండర్" అని వ్రాసి 30-4-1962 లోపు అందునట్లు పంపవలెను. టెండర్లు ఫ్యాక్టరీ మెయిన్ గేటువద్ద వుంచబడిన టెండర్ బాక్సులోకూడా వేయవచ్చును.

4 వ సంయుక్త వారము

తా: జమున, రమణమూర్తి, యస్. వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, రమణారెడ్డి, రాజశ్రీ.

దీపక్ మహల్
హైద్రాబాద్
రాజేశ్వర్
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
శ్రీనివాస్ - వరంగల్
—నవయుగ విడుదల.

4 వ వారం

వాసు ఫిల్మ్స్ (మద్రాసు) వారి

*** ఝూల ***

నారంగ్

(ఎయిర్ కండిషన్డు) ఫోన్: 4776

ప్రతిరోజు 3 ఆటలు:
12-15, 3-30, 9-30.

4 వ వారం

మోహన్ - బొరంగాబాద్

లక్ష్మి భారత్
నాందేడ్ మహాబూబ్‌నగర్
—ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్.

శుభకృత్ సం॥ చైత్ర శు॥ చతుర్దశి తె 4-17 వా॥స్త తె 4.47
ఉ వ 11-26 మొ॥ 1-18 వరకు
(శాలివాహన శకము: 28-1-1884)
18-4-1962 బుధవారము

" ఇనురూపము జలములం
దోచిన కియ బుద్ధిం
బతిబింబ సిద్ధత వెలుం
గొందిన యాత్మ ను
బరమార్థత గను సత్త్వ
స్థులకు నిజము గానంగ
నగున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

18 ఏప్రిల్ 1962
బుధవారము

కమ్యూనిస్టు చైనా దుష్ప్రచారము

కొద్ది రోజుల క్రిందట భారత ప్రభుత్వానికి సరిహద్దు సమస్యను గురించి పంపిన కొన్ని అధికార పత్రాలను యిటీవల కమ్యూనిస్టు చైనా ప్రభుత్వము పెకింగ్‌లో ప్రకటించినది. ఈ పత్రాలలో చాలా వాటికి భారత ప్రభుత్వము యిదివరకే సరియైన సమాధానములను యిచ్చియున్నది. మిగతా పత్రాలకు భారత ప్రభుత్వము తగిన సమాధానాలను సిద్ధపరచుచున్నది. భారత విదేశాంగశాఖ ప్రతినిధి యొకరు రెండు రోజుల క్రిందట కమ్యూనిస్టుచైనా ప్రకటించిన పత్రాలు కేవలము ప్రచారాత్మకమైనట్టివి యని వ్యాఖ్యానించినారు. భారత ప్రభుత్వ ప్రతినిధి చేసిన యీ వ్యాఖ్య సమంజసముగా నున్నది. కమ్యూనిస్టు చైనాకు సరిహద్దు సమస్యను శాంతియుతముగ పరిష్కరించుకోవాలనే సదాశయము యేకోశానా లేదు. ఇది గడచిన మూడు సంవత్సరాలయందు స్పష్టముగా వెల్లడియైనది.

కమ్యూనిస్టు చైనా అవలంబించే విధానాలకు ప్రధాన ప్రాతిపదికలు అబద్ధాలు, కపటము, మోసము యిత్యాదులు. భారత దేశమునకు చైనా కమ్యూనిస్టు నాయకత్వము విశ్వాస ఘాతుకము గావించినది. ఒకసారి మన స్నేహదేశమని నమ్మి కమ్యూనిస్టుచైనాచే మోసపోయినాము. కమ్యూనిస్టు చైనా సత్యస్వరూపము బయట పడినది. కమ్యూనిస్టు చైనా విస్తరణ కాంక్ష, సామ్రాజ్యవాద మనస్తత్వము, యుద్ధదాహము ప్రపంచానికి పూర్తిగా తెలిసిపోయినవి. ఇక మరొకసారి మనము కమ్యూనిస్టు చైనాను నమ్మడముగాని, నమ్మి మోసపోవుటగాని జరుగుటకు అవకాశము లేదు. ఒకవేళ కమ్యూనిస్టు చైనా నాయకులు యింకా భారత దేశాన్ని తమ కల్లిబొల్లి కబుర్లచే మోసగింపగలమని అనుకొనుచున్నట్లయితే వారు ఆత్మవంచన చేసుకొంటున్నారని భావించ వలసియుండును.

1954 లో మన దేశానికి కమ్యూనిస్టు చైనాకు టిబెటు విషయమున కుదిరిన ఒడంబడికలో రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలకు ప్రాతిపదికగా పంచశీల సూత్రాలు రూపొందించబడినవి. పంచశీల సూత్రాలను భారత దేశము త్రికరణ శుద్ధిగా ఆచరించుచున్నది. అంతేకాదు అమెరికా, బ్రిటన్ వంటి పాశ్చాత్యదేశాల వారికి పంచశీల సూత్రాల ప్రాధాన్యతను, ప్రయోజకత్వాన్ని భారతదేశము నచ్చజెప్పినది. పంచశీల సూత్రాల ద్వారా ప్రపంచశాంతికి పెట్టని కోటగా స్వతంత్ర తటస్థదేశాల బలమైన శక్తిని భారత దేశము కొద్ది సంవత్సరాల కాలములోనే సమీకృత పరచగలిగినది. కాని కమ్యూనిస్టు చైనా భారత దేశ భూభాగాన్ని దురాక్రమణ గావించినది; భారతదేశ సార్వభౌమాధికారానికి భంగము కలిగించినది; భారతదేశ అంతర్గత వ్యవహారాలలో అనుక్షణము జోక్యము కలుగజేసు కొనుచున్నది. భారతదేశానికి వ్యతిరేకముగ కమ్యూనిస్టు చైనా చేయుచున్న దుష్ప్రచారము సభ్యతకు, నాగరికతకు తలవంపులు కలిగించుచున్నది. పంచశీల సూత్రాలకు వరుసపెట్టి భంగము కలిగించినది కమ్యూనిస్టుచైనా. పంచశీల సూత్రాలలో కమ్యూనిస్టు చైనాకు యేమాత్రమును విశ్వాసములేదని నిస్సంశయముగ ప్రపంచము గుర్తించినది. అయితే ప్రపంచాన్ని ప్రత్యేకించి భారతదేశాన్ని మభ్యపెట్టుటకు కమ్యూనిస్టు చైనా తిరిగి టిబెటు ఒడంబడికను పునరుద్ధరించాలంటున్నది. ఇది చాలా విచిత్రమైనసంగతి. కాగితాలపై ఒడంబడికలను కుదుర్చుకొన్నంత మాత్రమున ప్రయోజనములేదు. ఒడంబడికను అమలు పరచగలిగిన నైతికశక్తి ముఖ్యమైనది. కమ్యూనిస్టు చైనాలో యీ నైతికశక్తి యెండమావులవంటిది. భారతదేశ భూభాగము నుండి కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదులు దురాక్రమణను ఖాళీచేయనంతవరకు తిరిగి యెట్టి ఒడంబడికలకును తావు ఉండబోదు. ఈ సత్యము కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదుల తలకెక్కగలదని ఆశించుచున్నాము.

— —

ఢాకా యూనివర్సిటీ మూసివేత

విద్యార్థుల ఆందోళన దృష్ట్యా అధికారుల నిర్ణయం

ఢాకా, ఏప్రిల్ 17

నేటినుండి వర్తమానవిద్యావత్సరాంతము వరకు- అంటే మే 31 వరకు- అన్నితరగతులనూ మూసివేయడానికి తూర్పు పాకిస్తాన్‌లోని ఢాకా యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారు.

యూనివర్సిటీ ఆర్టు ఫాకల్టీలో కొన్ని సంఘటనల అనంతరము నేడి నిర్ణయము తీసుకోబడింది. తరగతులు పనిచేయకపోయినప్పటికీ అవసరమైన విద్యార్థులకు సలహాలివ్వడానికి మార్గదర్శకత్వానికి అధ్యాపకులు సిద్ధంగా ఉండగలరని ప్రకటింపబడింది.

నిన్న ఆర్టు ఫాకల్టీ విద్యార్థులు సమ్మెకు పూనుకొని బలవంతాన తరగతులను మూయించడమేకాక ఆడపిల్లల్ని, టీచర్లను అవమానించారట.

ఢాకా యూనివర్సిటీ విద్యార్థులు, ఇంజనీరింగు కాలేజి విద్యార్థులు నిన్న మూడుదినాల సమ్మె ప్రకటించారు. రాజకీయ ఖైదీల్ని విడుదలచేయాలనీ, ప్రాతిపదిక ప్రజాస్వామ్య హక్కుల్ని ప్రజలకు కల్పించాలనీ, వాక్‌స్వాతంత్ర్యము సభా స్వాతంత్ర్యము కల్పించబడాలనీ కోరుతూ విద్యార్థులు కొన్నాళ్ళుగా ఆందోళన జరుపుతున్న అంశము పాఠకులెరిగినదే.

— —

యోగి శన్ శన్‌పాల్ మృతి

జబల్పూర్, ఏప్రిల్ 17

యోగిగా జీవితాన్ని గడుపుతూ దాదాపు వందేండ్ల పైబడి జీవించిన శన్ శన్‌పాల్ అను వాతడు మొన్న రాత్రి చనిపోయారు. ఇక్కడికి 12 మైళ్ళ దూరాన ఉన్న నవజరేలా అను గ్రామములో ఆయన అంత్యక్రియలు జరిగాయి.

నాగరాష్ట్ర నిర్మాణానికై రాజ్యాంగ సవరణ బిల్లు

ప్రస్తుత లోకసభసమావేశంలో ప్రతిపాదనకు అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

భారత యూనియన్‌లో పదహారవ రాష్ట్రముగా నాగప్రాంతాన్ని ఏర్పరచేందుకు రాజ్యాంగాన్ని సవరించే నిమిత్తము ఒక బిల్లు ప్రస్తుత లోకసభ సమావేశంలో ప్రతిపాదించబడగలదు.

ఈబిల్లు నాగ రాష్ట్ర నిర్మాణానికి రాజ్యాంగ నిబంధనల సవరించడంతో పాటు రాష్ట్రపతికి ఈ నిమిత్తమై తగు అధికారాలు ఇవ్వగలదు.

ప్రధాని నెహ్రూ మరియు నాగ ప్రజల కన్వెన్షన్ 1960 ఆగస్టులో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించి ఈబిల్లు నాగ రాష్ట్ర నిర్మాణానికై ప్రతిపాదింపబడుతున్నది. నాగప్రాంత ప్రతిపత్తిని కేంద్ర పరిపాలిత ప్రాంతం నుండి రాష్ట్రస్థాయికి మార్చగలదు.

—...

ఎన్నికల పద్ధతుల్లో మార్పులు

శ్రీ జయప్రకాశ్ అభ్యర్థన

లక్నో, ఏప్రిల్ 17

ఇప్పటి ఎన్నికల పద్ధతులలో ఎటువంటి మార్పులు తేవడం అవసరమో శాసనకర్తలు ఆలోచించాలని పర్యోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ కోరారు.

దేశములో ఏతరహా ప్రజాస్వామ్యాన్ని అనుసరించాలన్న విషయం ఆలోచించడాలని ఆయన నిన్న యు. పి. ఎం. ఎల్. ఏల సమావేశములో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంకన్న మిన్నఅయిన పద్ధతిని ఆశించారు. ఆ పద్ధతి ప్రకారము ప్రజలు పరిపాలనా వ్యవహారాలలో పాల్గొనగలుగుతారు ప్రభుత్వము ప్రజలదే అవుతుందని అని శ్రీ జయప్రకాశ్ అన్నారు. పంచాయతీరాజ్ స్థాపనద్వారా యీ పద్ధతి అనుసరణ పట్ల కొంత ఆశాభావము కలుగుతున్నదని పరిపాలనా సామర్థ్యము కోసమే అధికారవికేంద్రీకరణము అవసరమా అని ఆలోచించుకోవాలనీ ఏమైనా వికేంద్రీకరణమంతగా కేంద్రీకరణము ప్రజాస్వామ్య లక్షణము అవుతుందేమో అనన్నారు. పార్టీప్రాతిపదిక యానిట్లకు ఎక్కువ అధికారమివ్వాలనీ యిలా ఏ పార్టీ యింత వరకూ చేయలేదనీ శ్రీ జయప్రకాశ్ అన్నారు.

.....

లండన్ చేరువలో కామన్‌వెల్తు ఆటల కేంద్రం

లండన్, ఏప్రిల్ 17

లండన్ చేరువలోని ఖాళీస్థలంలో- కామన్వెల్తు స్పోర్ట్సు ఫెలోషిప్ ఆటలు క్రికెట్, టెన్నిస్, సోకర్, హాక్ నిర్వహిస్తారు. ఈ ఆటలకు అనువైన ఆటస్థలములు ఈవేసవిలో సిద్ధమవుతవి. లండన్‌లో ఉండేప్పుడు కామన్వెల్తు దేశాల పౌరులు ఈ ఆటస్థలాలను ఉపయోగించుకొనవచ్చు ఈ ఫెలోషిప్‌కు రాజకీయాల ప్రమేయంలేదు-లండన్‌లోని కామన్వెల్తుదేశాల హైకమీషనర్లందరూ పోషకులు ఈ కొలను, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ వంటివి కూడా త్వరలో ప్రారంభమవుతవి.

ఈ పథకం నిర్వహణకు డబ్బుఅవసరము, పౌ 75,000 లను సేకరించే కృషి జరుగుతున్నది. విరాళాలు ఇవ్వవలసినదిగా పారిశ్రామిక వాణిజ్యాది సంఘాలకు నిర్వహణ సంఘం విజ్ఞప్తి చేశారు. సభ్యత్వరుసుం సంవత్సరానికి 1 పౌ. అయితే విద్యార్థులు 10 షిల్లింగులు చెల్లిస్తే చాలు.

—...

రామయ్యజోషికి కార్పొరేషన్ శ్రద్ధాంజలి

హైద్రాబాద్, ఏప్రిల్ 17

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అత్యవసర సమావేశం నిన్న సాయంత్రం మేయర్ శ్రీరామ్మూర్తి నాయుడు అధ్యక్షతన జరిగి జమీస్తాన్‌పురా కార్పొరేటర్ శ్రీ రామయ్యజోషి అకస్మికమృతికి సంతాపం వెల్లడిస్తూ తీర్మానించబడింది.

మున్సిపల్ కాంగ్రెసుపార్టీ నాయకుడు జయాచారి సంతాప తీర్మానం తెచ్చారు. ఉగురు కాంగ్రెసు సభ్యులు ఇద్దరు మజ్లిస్, ఇద్దరు యునైటెడు డెమోక్రాటిక్ ఫ్రంట్‌వారు, ఒక సోషలిస్టు మాట్లాడారు.

కమిషనర్ శ్రీ లోకనాథం శ్రీ రామయ్యజోషి సేవాభావం మూర్తీభవించిన వ్యక్తి అని ఉగ్గడించారు. కార్పొరేటర్లు కృషిచేసి స్వర్గీయుని కుటుంబానికి ఏదయినా సహాయము చేయడానికి పూనుకోగలరని ఆయన ఆశించారు.

మేయర్ కూడా తమ సంతాపాన్ని వ్యక్తంచేశారు,

శ్రీ నిజలింగప్ప, కట్టూ వ్యవహారాలు

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి విపులీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 17

మైసూర్ రాజకీయాలు ప్రస్తుతం పరిష్కారము కాగలవని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ ప్రస్తావించారు.

రాష్ట్రశాసనసభకు శ్రీ నిజలింగప్ప ఉపఎన్నికలో పోటీచేసే విషయమై చేయబడిన ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ సంజీవరెడ్డి శ్రీ నిజలింగప్ప రాష్ట్రశాసనసభకు పోటీ చేయాలని ఢిల్లీలో ఏమీ నిర్ణయం గైకొనబడలేదన్నారు. శ్రీ నిజలింగప్ప కోసము ముగ్గురు - నలుగురు ఎం- ఎల్- ఏ-లు తమసీట్లు రాజీనామా చేయడానికి సిద్ధపడి అనుమతిని కోరారట. కాగా ఒకరికి అనుమతినివ్వబడిందట. రాజీనామా అంగీకరింపబడిన తరువాత ఉపఎన్నికలో అభ్యర్థి నియామకం సమస్య ఉత్పన్నమౌతుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. శ్రీ నిజలింగప్ప కోసమే రాజీనామా జరిగిందన్నది స్పష్టమేనని ఇప్పటికి మైసూరు రాజకీయాలు పరిష్కారం కాగలవనుకుంటున్నానని అసలు అదే కావలసిందనీ ఆయన పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్ వ్యవహారాల్ని గురించి ప్రస్తావించి శ్రీ సంజీవరెడ్డి మధ్యప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు పార్టీనాయకుడుగా శ్రీ మండ్లాయి ఎన్నిక కాకాలికి ఏర్పాటేమీ కాదన్నారు. డా॥ కట్టూ ఉపఎన్నికలో గెలిస్తే ముఖ్యమంత్రిత్వము చేపడుతారా అన్న ప్రశ్నకాయన జవాబిస్తూ శ్రీ మండ్లాయి చిరకాలముగా కాంగ్రెసు సేవ చేసినవారనీ శుక్లా మంత్రివర్గము నాటినుండి ప్రభుత్వములో ఉన్నవారనీ ఆయన నాయకుడయ్యాడంటే కాకాలికపు కాకాలికపు పేర్పాటు కాదనీ అన్నారు డా॥ కట్టూ కూడా ఓడిపోయిన వ్యక్తిగా మిగిలిపోవాల్సిన వ్యక్తి కారనీ అటిటమి తుడిచివేయబడాల్సిందేననీ కూడా ఆయన ప్రస్తావించారు.

—...

తమిళంలో ప్రమాణ స్వీకారంచేసిన యు. పి. సభ్యుడు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

నిన్న లోకసభలో ప్రమాణ స్వీకారాలన్నీ నాలుగు గంటలపాటు జరిగాయి.

యు. పి. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రఘునాథసింగ్ తనమాతృభాషా సంబంధించిన భాష తమిళంలో ప్రమాణం స్వీకరించారు. తమిళభాషను దేవనాగరిలో వ్రాసుకొని ఆయన చదివారు వెంటనే శ్రీ మహావీర్ త్యాగి తనకు తెలియని భాషలో సభ్యుడు ప్రమాణ స్వీకారం చేయడం సబబేనా అని ప్రశ్నించారు గాని ఆధ్యక్షుడేమీ వ్యాఖ్యానించలేదు.

ఒక మద్రాసు సభ్యుడు హిందీలో ప్రమాణాలు స్వీకరించినందున రఘునాథసింగ్ ప్రభృతులు హర్షధ్వానాలు చేసిఉన్నారు.

డా॥ ఎం. ఎస్. ఆనే సంస్కృతంలో ప్రమాణం స్వీకరించారు.

పంజాబులోనూ ప్రమాణాన్ని స్వీకరించజాలని సభ్యుడొక్కడే ఉన్నారు. ఆయన మధ్యప్రదేశ్ సభ్యుడు శ్రీ కుర్మాచే లోకసభ అధికారి ఒకరు హిందీలో ప్రమాణాన్ని చదువగా శ్రీ కుర్మాచే ఆ మాటలనే తిరిగి చెప్పారు.

—...

ఇండిపెండెంటు పార్లమెంటరీ గ్రూపు

ఈసారికూడా 1 మందితో వ్యవహరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

నూతన పార్లమెంటులో కూడా ఇండిపెండెంటు పార్లమెంటరీ గ్రూపు వ్యవహరించగలదు ఈఇండిపెండెంటు పార్లమెంటరీ గ్రూపు 1952 నుండి వ్యవహరిస్తూనే ఉంది. కొత్తపార్లమెంటులో యీ గ్రూపునకు 11 మంది సభ్యులున్నారు వారు:

కర్ణిసింగ్ (బికనీర్ మహారాజు) ఫ్రాంక్ ఆంథొనీ, లక్ష్మీమల్ సింఘ్వి, జైపాల్ సింగ్, ఈశ్వరమరాండి, కాశీరంగుప్త, హరిచరణపాయ్, గౌరీశంకర్, ఎఇటి. జారో (ఫిఫ్ఫిప్), విజయభూషణసింగ్ దేవ్, సత్యప్రకాశ్.

ఈ గ్రూపులో మరికొందరు చేరగలరనీ ప్రతిపక్షాల్లో మూడవ పెద్దపక్షం కాగల అవకాశం ఉందనీ తెలుపబడింది.

'కల్కిరావు'

చైత్ర వైశాఖ మాసాలు వసంతర్తువని చిన్నప్పుడు చదువుకున్న జ్ఞాపకం. అంటే వైశాఖంలోని "ఖ" కారము వల్ల ఒక భీష్మత్వం ఏర్పడుతు దో ఏమిటో వైశాఖమంటే వేసంగి అని పిస్తుంది. నిజంగా "వైశాఖం" ప్రకృతి, "వేసంగి" వికృతి కాబోలు. కాని లలిత మనోహరంగా వర్ణించబడే వసంతర్తువులోనే మండుటెండల్ని రాళ్లు పగిలే, నిప్పులు చెరిగే వైక్లిష్ట్యాన్ని ఊహించడం ఇష్టములేక పోతున్నది. కాబట్టి వైశాఖ మాసానికి వసంత ఋతువుకు సంబంధము లేకుండా చేస్తే కొంత యీ మనస్తాపం తీరుతుందేమో!

కాని వైశాఖం భీష్మమైనదేనా? రాత్రులు కురవలై, పగళ్లు పొడవై పోతాయంటే భోగాలు కురవలై, శ్రమలు అధికమైపోతాయనేగా అర్థం. పగలు దృష్టివాతక్షింపని రూపం కూడా రాత్రిళ్ళు ఒక దోబూచుల అస్పష్ట- ఆకృతి ధరించి మనోహరం కావడం కద్దు. రాత్రి ఎప్పుడూ కళాత్మకమైంది. చతుష్షష్టి కళలలో వృత్తిరూపమైన లేదా ధర్మరూపమైన కళల్ని వదిలేస్తే మిగిలిన కళలన్నిటికీ సారక్షేత్రం రాత్రి. అందుకే పగల్ని పురుషునితోను, రాత్రిని మదవతితోను పోల్చారు. అందునా వెన్నెల రాత్రి అయితే అభిసారికే అనుకోవచ్చు.

వేసవి శాలువు వెన్నెల రాత్రులంత సజావైన మజాగలది ఉండదు. శరత్కాలం వెన్నెల్ని కవులు ప్రబంధాల్లోకి ఎక్కించారుగాని, వేసవి వెన్నెలకన్న అనుభవయోగ్యమైందా శరత్జ్యోత్స్న? మూసిఉన్న తలుపుల్లోంచి, కప్పుకున్న దుప్పట్లల్లోంచి ఎంత వెన్నెల మాత్రం వడపోతకు గురికాకుండా శరీరాలకు తాకుతుందా, తాకితే ఆ "ఉహుహూ" వాతావరణంలో ఊహల్ని ఉద్విగ్నం చేస్తుందా? బహుశా యీ పరిస్థితులలోని వెన్నెల్ని సర్వ లక్షణ సౌందర్య ప్రభా భాసమానయగు కులకాంతతో పోల్చితే బాగుంటుందేమో. మన ధర్మాలన్నీ కులకాంతా వైశిష్ట్యాన్ని వేలాది పుటలతో చాటేవి కాబట్టే శరత్జ్యోత్స్నను అభిమానించడము నేర్చుకున్నాం. కాని రోజులు మారాయి కదండి. పాశ్చాత్య విజ్ఞానం కన్న ముందుగా పాశ్చాత్య జాగరికత మనల్ని చుట్టివేసింది కదా. కాని ఆ అభిమానాలకు అనుగుణముగా ఆతరహన్నాలు చేసే అలవాటు మన దేశంలో పెంచుకోలేము కాబట్టి జ్యోత్స్నా స్నానాలకు అలవాటు పడవచ్చు. అలాంటి అవకాశం వేసవిలో కాక మరెప్పుడు!

ఈమధ్య జ్యోత్స్నా స్నానాల మీద మోజు పడుతున్నకొద్దీ అర్ధరాత్రిళ్లు అకస్మాత్తుగా వర్షాస్నానాలే సంభవిస్తున్నాయి. వేసవి శాలం మీదికి వర్షాశాలము దురాక్రమణ జరిపినట్లవుతున్నది. మరి మానవాతీత శక్తులే దురాక్రమణ తత్వం ప్రదర్శిస్తున్నప్పుడు మానవ తత్వాలలో రాక్షసత్వాలు ప్రవేశించడం ఆశ్చర్యమా? దేశాలమీద దేశాలు శాసాలు, సిరియాలు, మారడము ఆశ్చర్యమా? మానవులు అధర్మప్రవర్తనలు కావడం అధికమైనందువల్లనే కాలాలు ఇలా ఎదురుతిరుగుతున్నాయంటారు అధ్యాత్మవాదులు. ఆది జీవితం, పారలౌకికం మందు సాగితేకదా ఆధిభౌతికం, పారలౌకికం ఆలోచించడానికి? అబ్బాయి, కాదు పారలౌకికాన్ని గురించి ఆలోచించేటంతి తీరిక యీ లౌకిక ప్రవృత్తుల మధ్య కనిపించడం లేదురా అని నిర్ధాయంగా దాచుకోకుండా చెబితే పాశ్చాత్య దేశాలలోకూడా హర్షించకేమోలెండి. ఎంత భౌతికవాదంలో పడి క్లేమ్యగత మనిషికంటతు జీవిస్తున్నప్పటికీ మానవుల అవజయాలకు తీంని కోరికలకు జవాబుగా "కర్మసిద్ధాంతం" తయారవుతున్నది. అంత మాత్రాన విజయాలన్నీ స్వాతిశయానికీ అవజయాలన్నీ కర్మకూ అంటకట్టే తత్వం ప్రబలడం మాత్రము ఏమంత మంచిది?

మనమంటున్నది హేతువాద యుగంలోనేనయినాగకర్తలంటాంటారు. కాని నిర్హేతుక శిక్షణమే అధికమైపోతోంది. కార్యాకార్యాలలోనిం చడంగాని, న్యాయాన్యాయాల్ని సమీక్షించుకోడంగాని, ధర్మాధర్మాల్ని సంప్రదించుకోడంగాని అగ్రరాజ్యాలనుండి అంతరంగంవరకూ సాగుతున్న ట్లే తోచదు. యుక్తాయుక్త విచక్షణ చూపడం పోయి యుక్తి కుయుక్తుల ప్రసరణకు తెలివితేటలు, ఆవకాశాలు వినియోగింపబడుతున్నాయి. మానవులు వనచరాలుగా ఎన్నడో మారిపోవడం ప్రారంభించారు. డార్విన్ సిద్ధాంతం వెనక్కు పరిభ్రమిస్తున్నది. జంతువుల్లోంచి మానవులు పుట్టారో పుట్టలేదోగాని మానవుల మనస్సులలో యిప్పుడు జంతు తత్వాలు ప్రబలుతుండడము స్పష్టంగా చూస్తున్నాం. పోయి పోయి మానవులు జలచరాలుగా మారిపోతున్నారు. ఎందుకంటే పెద్ద చేప చిన్న చేపను తినేస్తుందట, అలాగే పెద్ద మానవుడు చిన్న మానవుణ్ణి తినేస్తున్నాడు. డబ్బున్నవాడు పేదవాణ్ణి బ్రతకనివ్వడు. పేదవాడు తన అస్తిత్వంకోసం డబ్బున్నవాడిమీద యుక్తికుయుక్తులు ప్రయోగించక తప్పడములేదు. రూపాలు మారకపోయినా తత్వాలు మాత్రం వనచరాలనుండి మానవుల్ని జలచరాలుగా మారుస్తున్నాయి.

అయితే ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ప్రకృతియే విపరీత ప్రకృతిని ప్రదర్శిస్తుంటే పరమాత్మ మాత్రం ఏం చేస్తున్నాడుగనుక? పరమాత్మతలపోత అలాఉంది, శివునాజ్ఞలేనిది చీమైనా కదలదు. ఏ విపర్యయాలు సంభవించినా ప్రకృతిమీద ప్రభుత్వం వారేవే భగవంతుడు ఉద్దేశించినవే, భగవదుద్దిష్టం కాకుండా అరిస్టాటలుకూడా రావు- అని భగవద్వాదులు అంటారు. నేను మాత్రం ప్రభుత్వవాదినండి-అందువల్ల ఒక్క ప్రశ్న. ఏ కష్టనష్టాలు, ఏ ఆపత్తులు, విపర్యయాలూ వచ్చినా భగవల్లీల అని సరిపెట్టుకొనేవాళ్ళు పన్నులెక్కువైనా, బియ్యం శేరు రూపాయి అయినా, ఉండే ఇళ్ళు కట్టిన కొన్నాళ్ళకే పగుళ్లు చూపినా, కట్టిన ఆనకట్టలు కొట్టుకుపోయినా, ఎన్ని అనిష్టాలు జరుగుతున్నా ఇవన్నీ ప్రభుత్వ లీలలని ఎందుకు సరిపెట్టుకోరు? వరదలు వచ్చి వేలాదిమంది చనిపోతే పాపం పండి భూభారము ఈ రకంగా తీరుతోందని జబాలిస్తే వాళ్ళు ఉన్నప్పుడు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి, కొనుక్కొనే స్తోమతలేక బస్తీరోడ్లపక్కనే పేవుమెంట్లమీద దిక్కు లేకుండా- పత్రికలలోకి ప్రభుత్వ దస్త్రాలలోకికూడా ఎక్కకుండా- ఆకలి చావులు చచ్చే వాళ్ళుకూడా భూభారం తీరడానికే చనిపోతున్నారు, ఇవి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్లు జరుగుతున్న సంఘటనలేమని జవాబు చెప్పగలవాళ్ళు తయారు కావద్దూ! వాళ్ళకు లోక భీతిఉండి స్వయంగా తయారు కాకపోయినా ప్రభుత్వమైనా ఆలాంటివాళ్ళను కొందరిని తయారు చేయడానికి శిక్షణ శిబిరాలు నిర్వహించవద్దా? మన ధర్మాల్నిబట్టి ప్రభువు దైవంతో సమానం. కాబట్టి ప్రభుత్వంకూడా భగవంతుడన్నమాటే. విమర్శించడానికి హక్కు లేదు. నీకిష్టంలేని పనులు భగవంతుడు నీ చెత్తిన చదుతుంటే ఇంకాస్త రాంధజన చేస్తావూ? ప్రభుత్వం తన చేతగాని పనుల్ని చేతకానట్టు చూస్తూ జరుగనిస్తుంటే ఎదురుగా కనిపిస్తోందని కదా అని విమర్శిస్తావూ? ఇది ధర్మమేనా? ఇలాంటి అధర్మం ప్రజలలో ప్రబలడం వల్ల కాదూ మండు వేసంగులలో కూడా మబ్బులు పడుతున్నాయి, కుంభవృష్టులు కురుస్తున్నాయి! 15 రూపాయల ఆదాయానికి 25 రూపాయల పన్ను ప్రభుత్వం విధించదలిస్తే మాత్రం ఏం? 80 రూపాయల జీతగాడికి ఆరడజను సంతానాన్ని భగవంతుడు ఇస్తే ఏమంటున్నాం కనక? మంత్రులు కార్లల్లో తిరుగుతారు, స్వంత పనులకు పోయికూడాటి. ఏలు సంపాదిస్తారు, ఏర్కంతిస్తున్న సౌకర్యాలనుధనవిస్తారంటూ కళ్ళ నీళ్లు పెట్టుకోకపోతే మన పురాణాలలో ఇంద్రలోక వర్ణన చదువుకొని మన ఇంద్రుడికన్నా తీసికట్టుగా నే ఉన్నామ్లే మన మంత్రులని సంతృప్తి పడించడం ఎన్నాళ్ళకీప్రజలు సేర్చుకుంటారు? తృప్తి అనేది లేకపోతే కాంక్షకు అంతు ఉండదిటండి? పురుషుడికి స్త్రీ కాంక్ష ఎలాగో, ప్రభుత్వానికి పన్నుల కాంక్ష అలా. ఏడాదికి 11 కోట్ల చొప్పున కాలు గళ్ళు 44 కోట్లదాకా పన్నులు మన ప్రభుత్వం సంపాదించదలుస్తున్నది. స్త్రీ పురుషుల అవినాభావ సంబంధమంటేదేనండి పన్నులు- ప్రభుత్వము సంబంధమూను. అసలు భగవంతుడివంటిదేగా ప్రభుత్వం. కోరికలు తీరడానికి భగవంతుణ్ణి పూజించి, భజనలు చేయడం లేదు! ప్రభుత్వాన్నికూడా అవసరమైనప్పుడు పూజించి, భజనలు చేయడం ప్రజల ధర్మం; భగవంతుణ్ణి తిట్టడం ఎలా దోషమో, ప్రభుత్వాన్ని విమర్శించడముకూడా అలా దోషమే.

(బాతాఖానీ క్లబ్ వేసవిశాల రాత్రి తరగతుల్లో ఒకనాటి మూవాజమ్మ ఉపన్యాసంనుండి సంక్షిప్తం.)

గొల్లపల్ల

టి. వి. ఎస్. ఎన్నిక: శ్రీ సంజీవరెడ్డి హర్షం

హైదరాబాదు, ఏప్రిల్ 17

విజయవాడ దక్షిణ నియోజకవర్గ స్థానాన్ని కాంగ్రెసు నిలబెట్టుకున్నందుకు కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు హర్షము వెల్లడించారు. శ్రీసంజీవరెడ్డి నేడే ఢిల్లీనుండి వచ్చారు.

కమ్యూనిస్టు అభ్యర్థి అనియోజక వర్గములో వలుకుబడికలవ్యక్తి కావడముతో కాంగ్రెసు గెలుపుపట్ల నాకున్న సందేహాలు వాస్తవాలయి, అయినా శ్రీ చలపతిరావు గెలిచారు. ఇది చాలా సంతోషించదగిన విషయం అని శ్రీసంజీవరెడ్డి విలేఖరులతో అన్నారు

కాంగ్రెసువారంతా ఐక్యతతో కృషి చేయడమే విజయవాడలో కాంగ్రెసు విజయానికి మూలమని ఆయన అన్నారు. వ్యక్తిగత విభేదాలు కాంగ్రెసువారిలో ఉండవచ్చుగాక. అని ఎన్నికలమీద ప్రభావాన్ని వేయలేదు. ఇలాగే సంఘటిత స్ఫూర్తి ఎల్లచోట్ల కనిపించగలదని ఆశిస్తున్నాను అని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

దక్షిణ వీట్నాంలో అమెరికా జోక్యం

రష్యా ప్రతిపాదనకు బ్రిటన్ నిరాకరణ

మాస్కో, ఏప్రిల్ 17

దక్షిణ వీట్నాంలో అమెరికా జోక్యాన్ని అంతము చేయాలని అమెరికాను కోరడానికి సంయుక్తగా విజ్ఞప్తి పంపాలని బ్రిటన్‌కు రష్యా కావించిన ప్రతిపాదనను బ్రిటన్ నిరాకరించింది.

—....

పాకిస్తాన్ పర్యటనకై భారత క్రికెట్ జట్టుకు ఆహ్వానం

కరాచీ, ఏప్రిల్ 17

వచ్చేశీతాకాలములో పాకిస్తాన్‌లో పర్యటించాల్సిందిగా భారత క్రికెట్ జట్టుకు పాకిస్తాన్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆహ్వానము అందజేసింది. ఈ ఆహ్వానము అంగీకరించబడితే భారతజట్టు ఐదుటెస్టుమ్యాచ్‌లు ఇతర జోనల్ మ్యాచ్‌లు ఆడగలదు.



హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం ఏప్రిల్ 19

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30విజయవాడవలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత పరిచయ కార్యక్రమం, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం, వసంత సమీరము సంగీత రూపకం రచన : యు. కృష్ణమూర్తి 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కలం-ఇ-శాజా స్వీయ కవిత (ఉర్దూ), 7-30 ఆంధ్ర ప్రదేశ్ లో విశ్రాంతి కేంద్రాలు ప్రసంగము రాజ్యం సిన్హా, 7-45 రాగం, జానం, పల్లవి ఓలేటి వెంకటేశ్వర్లు, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 మాళవికా శానన్ : తుమ్రి, ఖమాజ్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము, రామప్ప రచన : వి. నారాయణరెడ్డి, 11-00 వాతావరణసూచన,ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కి లో సై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 కర్ణాటక సంగీతం, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కర్ణాటక సంగీతం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీత్ : వి. సీత, అనసూయాదేవి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుఖోదయం. 6-35భక్తి రంజని : పోలిపెద్ది వెంకటేశ్వర కవి కృతులు, 6.55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 ఎల్లమంద వెంకటేశ్వర్లు : వాద స్వరం, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

9-00 ఎ ఐ. ఆర్. వాద్యబృందం, 9-15 క్రికెట్ వ్యాఖ్య, 9-30 ప్రసార సమాప్తి.

ఓడినవారు మళ్ళీ పోటీ చేయరాదని ఏమీలేదు

శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 17

ఎన్నికలలో ఓడిపోయిన వారిపట్ల ప్రజలకు ఎక్కువ జాలి ఉంటుందనీ కాబట్టి కనీసం ఎన్నికలలో ఓడిన వ్యక్తిని కాబట్టి తనకా విషయము తెలుసునని నేడు కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి 1952 ఎన్నికలలో తన సొంత జిల్లా అనంతపూర్‌లో నే కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ తరిమెల నాగిరెడ్డికి ఓడిపోయిన విషయము పాఠకులెరిగినదే.

ఎన్నికలలో ఓడిపోయిన వారిని తిరిగి ఉప ఎన్నికలకుగాని, పార్లమెంటు ఎన్నికలకుగాని అభ్యర్థులుగా నిలుపవచ్చునా, జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా నిలుపవచ్చునా అని విలేఖరులు ఆయనను ప్రశ్నించారు.

ఓడినవారిని తిరిగి ఎన్నికలకు నిలుపడమేమి తప్పుకాదనీ వారిమీద ఏమీని షేధము లేదనీ ఎవర్ని నిలిపినా ఎన్నుకొనేది లేనిది ప్రజల ఇష్టమనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఇటీవలగా ఎన్నికలలో ఓడిన డా॥ కట్టూను గురించి ప్రస్తావించి ఆ ఓటమిని ఆయన తొలగించుకోవాలనీ లేకుంటే ఆయన చిరకాలసేవపట్ల అన్యాయమే జరిగినట్లు కాగలదనీ శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

—....

అంతర్జాతీయ కళింగ బహుమతి

సిలోన్‌లో ఉంటున్న బ్రిటిష్ రచయితకు ప్రదానం

ప్యారిస్, ఏప్రిల్ 17

సైన్స్‌ను సువ్యాప్తముచేయడంలో ప్రధాన భూమిక వహిస్తున్న వారికి ఇచ్చే అంతర్జాతీయ కళింగ బహుమతి ఈసారి సిలోన్‌లో నివసిస్తున్న శాస్త్రీయ వ్యవహారాల బ్రిటిష్ రచయిత ఆర్థర్ సి. క్లార్క్‌కు ఇవ్వబడింది.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ యీ బహుమతిని వ్యవస్థీకరించారు. ఇది వెయ్యి పౌన్లు స్టెర్లింగ్ విలువగల బహుమతి. యునెస్కో నియమించే అంతర్జాతీయ నిర్ణేతల సంఘము బహుమతిని నిర్ణయిస్తుంది.

మ: 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 ఎల్లమంద వెంకటేశ్వర్లు : వాద స్వరం, 1-30 యూనివర్సిటీలతో 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము గరుడ గమన రారా రామదాస్ కీర్తన గ్రామ సేవకుల శిక్షణ భారతం - పురాణ కాలక్షేపం వార్తావాహిని ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఫిల్మ్ సంగీతం విశేషాలేమిటి? చేయంగల విన్న పాలు, 7-30 ప్రవచనం, 7.45 ఓలేటి వెంకటేశ్వర్లు రాగం, తానం, పల్లవి, 8-30 ఢిల్లీ నుండి రేడి, 8-40 లలిత సంగీతము, 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము రామప్ప రచన : వి. నారాయణరెడ్డి. 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

జాతీయ ప్రగతి, అంతర్జాతీయ స్నేహభావం

మన ఆశయాలని డా॥ రాధాకృష్ణ ఉద్బోధ: 75 మంది నూతనసభ్యులతో రాజ్యసభ ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ద్వివార్షిక ఎన్నికల అనంతరం నేడు రాజ్యసభ సమావేశం ప్రారంభమైనప్పుడు 75 మంది కొత్తసభ్యులు ప్రమాణాలు స్వీకరించారు. అర్థ, ధర్మాలమధ్య విపర్యయం ఏర్పడినప్పుడు సత్యపాలన సంక్షేమసాధనకై భౌతిక సౌఖ్యాల్ని త్యజించాలన్న నారద స్మృతి వాక్యాన్ని పేర్కొంటూ అధ్యక్షుడు డా॥ రాధాకృష్ణ నూతన సభ్యులకు స్వాగతం పలికారు.

రాజ్యసభ వాయకుడు హాఫీజ్ ముఖ్తార్ ఇబ్రాహిం మొట్టమొదట ప్రమాణం స్వీకరించారు. ఆయన ఉర్దూలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన తరువాత కార్మికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కైముఖలాల్ హాతీ ప్రమాణం స్వీకరించారు రాష్ట్రాలవారీగా అక్షరక్రమం ప్రకారం సభ్యులు ఇంగ్లీషు, హిందీ, తెలుగు, తమిళం, ఒరియా, ఉర్దూ, కన్నడ, మళయాళం, బెంగాలీ, పంజాబీ, మరాఠీ భాషలలో ప్రమాణాలు స్వీకరించారు.

యు పి. సోషలిస్టు సభ్యుడు శ్రీ మురహరి అధికారులు ఎంత చెప్పినా వినివించుకోకుండా ప్రమాణ స్వీకారానికి ముందు రాజ్యాంగ ప్రాతిపదికను విమర్శిస్తూ కొంత ప్రసంగించి రాజ్యాంగం వయోజన ఓటింగ్ ప్రాతిపదికగా తయారుకాలేదనీ దాన్ని సవరించడానికి ఏదైనా ప్రయత్నం జరగాలనీ అన్నారు.

డా॥ రాధాకృష్ణ ప్రసంగిస్తూ గత పదేళ్ళుగా రాజ్యసభలో విభిన్న వ్యక్తులమధ్యగల సహకార సుహృద్భావ పరస్పర గౌరవ భావాలను ప్రస్తావించారు. జాతీయ ప్రగతి, అంతర్జాతీయ స్నేహభావం మన ఆశయాలు ఈ ఆశయాలకే గతంలో పని చేశాం. ఈసారికూడా ఆ ఆశయాలతోనే సభ్యులు ఇక్కడ సమావేశమయ్యారని భావిస్తున్నాను. ఆ ఆశయాలకే సభ్యులు అంకితమౌతూ ప్రమాణాలు స్వీకరించారు అని పేర్కొన్నారు. ప్రజాసేవారంగంలో అభిమానాలకు తావు ఇవ్వరాదు. సిద్ధాంతాలను ఆమలు పరచాలి ఒక ధోరణిలో కొట్టుకుపోరాదు. విలువలకు ప్రాధాన్యమివ్వాలి. విలువన్నంత త్వరలో అసమానత్వాల తొలగింపునకు కృషిచేయడమే మన కర్తవ్యం. స్వార్థానికి దేశ ప్రయోజనాలకూ మధ్య విపర్యయం వచ్చినప్పుడు స్వార్థాన్నే త్యజించాలి అని డా॥ రాధాకృష్ణ ఉద్బోధించారు.

తరువాత రాజ్యసభ రేపటికి వాయిదా పడింది.

సభ్యులుగురు సభ్యులుగల కమ్యూనిస్టుపార్టీ రాజ్యసభలో తిరిగి ప్రధాన ప్రతిపక్షంగా రూపొందింది. భూపేష్ గుప్త నాయకుడుగా గల ఈ గ్రూపులో 11 గురు కమ్యూనిస్టులు ముగ్గురు కమ్యూనిస్టుల బలము గల స్వతంత్రులు ఉన్నారు. 1960లో ద్వివార్షిక ఎన్నికలు జరిగినప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా పి. ఎస్. పి. రూపొందింది. ఇప్పుడు పి. ఎస్. పికి 12 స్థానాలున్నాయి, నాయకుడుగా శ్రీ గంగాశరణ సిన్హా ఉన్నారు.

రాజ్యసభ సభ్యుల సంఖ్య 236, వీరిలో 12 గురు నామినేటెడ్ సభ్యులు. ఇంకా మూడు స్థానాలు ఉప ఎన్నికల ద్వారా భర్తీ కావలసి ఉండగా ప్రస్తుత బలాబలాలు ఇలా ఉన్నాయి:

కాంగ్రెసు 166, కమ్యూనిస్టులు 14. పి. ఎస్. పి 12, స్వతంత్రపార్టీ 11, జనసంఘం 2, జార్ఖండ్ పార్టీ 2, రిపబ్లికన్ పార్టీ 2, సోషలిస్టులు 2, డి.ఎం.కె. 1, ముస్లింలీగ్ 1, ఇండిపెండెంట్లు ఇతరులు 8.

—....

7వ అఖిల భారత రైల్వే వారోత్సవాలు

సాంస్కృతిక కార్యక్రమాల బహుమతులపంపకంతో ముగింపు

బొంబాయి, ఏప్రిల్ 17

భారత రైల్వేల 109 వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పరచబడిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న మండల రైల్వేల జట్లకు బహుమతుల పంపకంతో ఏడవ అఖిల భారత రైల్వే వారోత్సవాలు ముగిసినవి

ఈ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో ఉత్తర రైల్వేకు రెండు బహుమతులు సెంట్రల్ రైల్వే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ మద్రాస్‌కు చెరి ఒక బహుమతి వచ్చింది. అఖిల భారత రైల్వే వారోత్సవాల ప్రచార కమిటీ చైర్మన్ బి.నటరాజన్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఈ ఉత్సవాలు చాలా దిగ్విజయంగా జరిగాయని చెప్పారు.

ఈ సంవత్సరం తొలిమారుగా రైల్వేల కేంద్రోత్సవాలు బొంబాయిలో జరిగాయి. గడచిన ఆరు సంవత్సరాలుగా ఇవి ఢిల్లీలో జరిగిఉండెను.

గుడిపల్లి అప్రోచ్‌రోడ్

మంత్రి శ్రీ చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

దేవరకొండ, ఏప్రిల్ 17

దేవరకొండ జిల్లాకు పంచాయతి సమితి అధ్యక్షుడైన పెద అడిసర్లపల్లి మండి గుడిపల్లివరకు నిర్మింపబడిన 8 మైళ్ళ పైచిలుకు అప్రోచ్‌రోడ్‌కు యీనెల 12న ప్లానింగ్ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవము జరిపారు. పటిష్ఠమయిన ఆర్థిక ప్రాతిపదికపై గ్రామప్రాంతాల పునర్నిర్మాణానికి కృషిచేయాలని మంత్రి ఉద్బోధించారు. అభివృద్ధి కార్యక్రమాలుపంచాయతీసభ్యులకుతెలియనివి మాత్రమేకావనీ ప్రతి గ్రామస్థుడు శ్రద్ధాసక్తులు చూపాలనీ ఆయన హెచ్చరించారు. నిర్బంధ విద్యావిధానాన్ని విజయవంతం చేయాల్సిందిగా మంత్రి కోరారు.

దేవరకొండ పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రంగారెడ్డి స్వాగతమిచ్చారు. జిల్లాకు ఆర్థిక పరిస్థితులదృష్ట్యా ఆ ప్రాంతాన్ని వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించాలని ఆయన కోరారు.

గుడిపల్లి సర్పంచ్ శ్రీ ఎస్. నరసింహారెడ్డి ధన్యవాదాలర్పించారు.

ఇప్పట్లో ఢిల్లీ వెళ్ళే పనిలేదు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 17

కాంగ్రెస్ కగ్గింగు కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి హైదరాబాదుకు ఢిల్లీనుండి తిరిగి వచ్చారు.

ఏమైనా అత్యవసరమైన పని ఉండి పిలువనిస్తేనే తప్ప తాము ఇప్పట్లో ఢిల్లీ వెళ్ళల్సిరావడములేదని మే నెల ఆఖరులోనో లేక జూన్ మొదటి వారములోనో ఎ. ఐ. సి. సి. సమావేశము జరుగనున్నందున తాము అప్పట్లో ఢిల్లీ వెళ్ళవలసి ఉంటుందని వీరు తెలిపారు.

గ్రీన్ లాండ్సుకు మార్పు

ప్రస్తుతం లేక్ వ్యూగెస్టుహౌస్‌లో ఉంటున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి త్వరలో తమఅధికారనివాసమగు గ్రీన్ లాండ్స్‌కు మారుతారు. ఈనెలాఖరులోగా వీరు గ్రీన్ లాండ్స్‌కు మారవచ్చును.

—...

అలహాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

మేయరుగా జుల్ ఫికారుల్లా ఎన్నిక

అలహాబాద్, ఏప్రిల్ 17

కాంగ్రెసు మిశ్రమ గ్రూపు నామిని జుల్ ఫికారుల్లా నేడు అలహాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికయినారు. ఈ పదవికి పోటీ చేసిన వేణీప్రసాద్ అగర్‌వాల్ మూడు ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

జుల్ ఫికారుల్లాకు 80 ఓట్లు వచ్చాయి. శ్రీ అగర్‌వాల్‌కు 37 ఓట్లు వచ్చాయి. అగర్‌వాల్‌ను పి ఎస్ పి సోషలిస్టుపార్టీ జనసంఘం బలపరచాయి.

కాంగ్రెస్ మిశ్రమగ్రూపులో 22 మంది కాంగ్రెస్ సభ్యులు 8 మంది ఇండిపెండెంట్లు ఉన్నారు.

60 మంది సభ్యులుగల అలహాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ 22 పి. ఎస్. పి 11 సోషలిస్టు 4 జనసంఘం 6ఇండిపెండెంట్లు 11 ఉన్నారు.

—.—

శ్రీమతి సిరిమావో 45వ జన్మదినోత్సవం

కొలంబో, ఏప్రిల్ 17

ప్రపంచంలో ప్రప్రథమ మహిళా ప్రధాని సిలోన్ ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో బండారునాయకేకు నేడు 45 సంవత్సరములు నిండాయి. ప్రధానమంత్రి వేనవిమహాం మవారాలియాలో ఆమె తనముగ్గురుపిల్లలతో కలిసి జన్మదినోత్సవాన్ని విరాడంబరంగా జరుపుకున్నది.

వార్తాపత్రికసంపాదకుల మహాసభ

హైదరాబాదులో స్థాయీ సంఘ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 17

అఖిలభారత వార్తాపత్రికా సంపాదకుల మహాసభ స్థాయీ సంఘ సమావేశం యీనెల 27వతేదీన హైదరాబాద్‌లో జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. దేశపు అన్ని ప్రాంతాలనుండి దాదాపు 80మంది పత్రికా సంపాదకులు యీ సమావేశములో పాల్గొంటారు.

హైదరాబాద్‌లో వార్తా పత్రికా సంపాదకుల మహాసభ స్థాయీ సంఘ సమావేశం జరుగడం ఇదే మొదటిసారి.

—...

ఫైన్‌ఆర్ట్సు కళాశాల వార్షికోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 17

14-4-62 శనివారం సాయంత్రం ఫైన్‌ఆర్ట్సు కళాశాల వార్షికోత్సవం శ్రీయం. హెచ్. హస్నుద్దీన్ (స్టేట్ ఆర్కిటెక్టు)గారధ్యక్షతన జరిగింది వివిధ ఆటలపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచబడినవి.

విద్యార్థి సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ వి. వెంకటయ్య వర్తమాన సంవత్సరంలో జాముచేసిన కార్యక్రమాలను వివరిస్తూ నివేదిక సమర్పించారు.

పిమ్మట కుమారికవితాదేవోస్కర్ గారి వందనసమర్పణంతో సమావేశం ముగిసింది.

.....

వెండి బంగారు ధరలు

ముద్దాలరామయ్యగారిచంద్రయ్య

ఫోన్ నెం. 4890

హైదరాబాదు, ఏప్రిల్ 17

బంగారం 10 గ్రాం	128-00
ఆర్నోక్ ఫిస్ ,,	128-25
వెండి	97-00
వెండి (1కిలోగ్రాం)	224.00
వెండి చిల్లర	2-25

మీ సేవింగ్స్ బ్యాంక్ కాతాలమీద సాలుకు 3% చక్రవడ్డీని సంపాదించండి

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

టి. కన్సారా, జనరల్ మేనేజర్

ఇచ్చట మీకు సాలుకు 100 చెక్కులు లభించును. ముందుగా తెలుపనక్కర్లేకుండా ఎప్పుడైనా, ఎంత, మొత్తమునైనా మీరు తీసుకోవచ్చును.

B/C/107 TE

సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు 3వ అడిషనల్ జడ్జి కోర్టులో

స్మాల్ కాజెస్ సూట్ నెం. 62 ఆఫ్ 1962

కాకెట్టి శంకరయ్య అండ్ సన్స్ వారులు
మరియు
పొడ్డుటూరి నీలకంఠం, మర్చంట్, కరీంనగర్ ప్రతివాది

శ్రీ పొడ్డుటూరి నీలకంఠం, మర్చంట్ కరీంనగర్.

రు. 858-69 న. పైసలు వసూలుకొరకు పై కేసును 27-4-1962 ఉదయం 11-00 గం॥ విచారణ జరుపబడునని తెలుసుకోగలరు. కావున మీరు యీ కోర్టులో, వ్యక్తిగతముగా కాని లేక వకీలువ్యారాగాని హాజరయి కేసుకు సంబంధించిన ప్రశ్నలన్నిటికి సమాధానం చెప్పవలెను.

పై తేదీకి మీరు హాజరుకానియెడల కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని కూడా తెలియజేయనైనది.

బి. ఎస్. దేవేంద్ర
బి. ఎ. బి. ఎల్.
వాది తరపు అడ్వొకేట్

సికింద్రాబాద్
తేది: 16-4-62

మీ పిల్లలు బలముగా నుండుటకు తియ్యనిటానిక్

జి ప్లా

బాలామృతం మరియు గ్రేప్ వాటర్

శక్తి సర్వకార్యార్థం

కిర్లోస్కర్ మోటార్లు



"అత్యుత్తమం" అని ధ్రువపరచుటకంటె పలుకుట అతిసులభం. కాని దేశమంతటా హైడ్రో-ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులు, బట్టల మిల్లులు, ఇరిగేషన్ పథకములు మొదలైన వాటియందుగల ఆపరేటర్లు - కిర్లోస్కర్ మోటార్లు ప్రతీశోధనా మూలకంగాను అత్యుత్తమమైనవిగా ధ్రువపరచబడినవని ఆమోదింతురు. ఈ సఫలసిద్ధికి కారణములు: వాటి దృఢమైన నిర్మాణం, అత్యంత అధిక బరువునులాగే శక్తి మరియు పోషణ ఖర్చు తక్కువ.

జ్ఞాపకముంచుకోండి కిర్లోస్కర్ మోటార్లు పరిశోధనానుభవముతో అధునాతన సమూనాలలో రూపొందించబడి బాహుళ్యంగా నడక శోధనలు జరుపబడినవై యున్నవి. 250 హెచ్. పి. వరకు వివిధ రకములలో లభించుచున్నవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

888/2 అండ్ 8, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం. ప్ర)

హెడ్ ఆఫీస్: కిర్లోస్కర్ వాడి, జిల్లా: సాంగ్లి, మహారాష్ట్ర స్టేట్.



మాయా

మాయా సబ్బు వాడిన మీకు ఆహ్లాదము కలుగును

మృదువు మరియు సమృద్ధియగు నురుగు సౌమ్యమైన పరిమళముగల మాయా

MAYA TOILET SOAP

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

Shilpi SOM 14 TE

మాయ యొక్క 6 స్టాండర్డ్ కేక్స్‌తో విరిగిపోనట్టి ఒక ప్లాస్టిక్ బాక్స్ ఉచితం

MAYA TOILET SOAP

వివాహములకు-కొత్త స్టాక్

NB

బనారస్ బెంగళూరు కంచి గద్వాల్ చీరలు

బ్లౌజ బట్టలు

సూటింగ్, షర్టింగ్, మరియు మిల్లు బట్టలు

నీలకంఠం బాలకిష్టయ్య

చేనేత బట్టల దుకాణం

కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్.ఆంధ్ర.

A-A

2వ వారము

నేడు, రేపు

సా॥ 2-30 గం.

ప్రత్యేక ఆటలు.

సతీ అనసూయ

తా: ఎన్. టి. రామారావు, అంజలి, జమున, రేలంగి.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్

ఫోన్ నెం: 5336.

9 వ సంయుక్త వారం

శక్తి ఫిల్మ్స్

చైనా టౌన్

తా: షమ్మీకపూర్, షకీలా, హెలెన్, మదన్‌పురి.

ప్రభాత్ - హైదరాబాద్

ఆటలు: 6-30, 9-30.

—విజయ విడుదల.

నేడు మాత్రమే

నరసూ వారి

శ్రీవల్లీ కళ్యాణం

(సుబ్రహ్మణ్యస్వామి పుణ్యకథ) (తెలుగు)

నటీనటులు: పద్మిని, రాగిణి, శివాజీగణేశన్, చంద్రబాబు,

మనోహర్ టాకీస్ - సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-30, 9-30.

శుక్రవారం నుండి లక్ష్మి - వరంగల్

—వాణి విడుదల.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, ఏప్రిల్ 17
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్లు బియ్యం	55-00 58-00
గుజ్జలు	59-00 60-00
నెం. 19 వెంబర్లు	54-00 58-00
దొడ్డు బియ్యం	51-00 54-00
గర్కులు	54-00 55-00
బాసకరాలు	57-00 59-00
జంగారు తీగెలు	78-00 80-00
గొట్టెబియ్యం	45-00 49-00
24 వెంబర్లు	63-00 65-00
ఎస్.టి.కె. బియ్యం	62-00 68-00
కొత్తపాంబర్లు	62-00 72-00
పాతపాంబర్లు	78-00 92-00
కుసుమ బియ్యం	56-00 57-50
వచ్చుకొన్నలు	86-00 88-00
చట్టి కొన్నలు	86-00 88-50
తెల్లకొన్నలు	42-00 46-50
వనువు	125-00 180-00
కందులు పెద్దవి	42-00 44-00
కందులు చిన్నవి	87-00 40-00
మినుములు	67-00 72-00
పెసగలు	42-00 48-50
పెసలు	47-00 50-00
ఉలవలు	26-50 29-00
తెల్లం	84-00 88-00
మిరపకాయలు	110-00 200-00
చింతపండు	60-00 98-00
పుల్లిగడ్డ	7-00 9-00
తెల్లిగడ్డ	75-00 84-00
తెల్లనువ్వులు	114-00 184-00
ఆముదాలు	68-00 64-00
ధనియాలు	60-00 64-00
కుసుమలు	48-00 58-25
ఇలాతిపల్కు పెద్దది	103-00 105-00
ఇలాతిపల్కు నం॥ 18	77-00 82-00
బన్సి గోధుమలు	57-00 64-00
కర్‌బతి గోధుమలు	65-00 69-00
పత్తిగింజలు	84-00 87-50
కందిపప్పు పెద్దది	59-00 61-00
కందిపప్పు చిన్నది.	50-00 53-00
పెసగపప్పు	50-00 54-00
మినుపపప్పు	92-00 94-00
పెసరపప్పు	68-00 70-00
పల్కుమావె 10 కిలో	18-62 18-75
కల్నిపిండి	22-50 22-75
అనుములు	87-00 48-00

ముత్తంగి ముదిరాజ సంఘం ఎన్నిక

సంగారెడ్డి, ఏప్రిల్ 17

ఈనెల 15 వ తేదిన సంగారెడ్డిలో శ్రీ సత్యనారాయణ స్వామి ముదిరాజ మహాసభ అధ్యక్షులు శ్రీయస్. ముత్తయ్యగారి అధ్యక్షతలో ముత్తంగి గ్రామ ముదిరాజ సంఘం ఎన్నికలు జరుపబడినవి. అందులో యీ దిగువ వారు యెన్నుకోబడినారు.

అధ్యక్షులు: శ్రీ ఎపి. బుచ్చయ్య
ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. వెంటయ్య, కార్యదర్శి: శ్రీ ఎ. హనుమయ్య, కోశాధికారి: శ్రీ డి. రాధయ్య, సభ్యులు శ్రీ యస్. సాయులు, ఎ. గండయ్య లక్ష్మయ్య.

పుట్టుకురుపు నివారణకై పరిశోధనలు

ప్రబలమైన క్రిమి సంహారి ఈస్టు ఉపయోగాలు

స్టట్‌గార్టు, ఏప్రిల్ 17

పుట్టుకురుపు నివారణోపాయము కనిపెట్టుటలో చాలకాలముగా వైద్య పరిశోధకులు కృషి సాగిస్తున్నారు. చికిత్సకై అనేక క్రొత్తమందులు కనిపెట్టారు. ప్రథమ ప్రపంచ యుద్ధానికి పూర్వమే జర్మను ఇంజనీరు, రసాయనిక వేత్త ఒకాయన "ఈస్టు"కు గల పుట్టుకురుపు నివారణ గుణము కనిపెట్టాడు వీరు పారాయిని పులియచేసే "ఈస్టు" కణాలు చీకటిలో మినుకు మినుకుమని మెరుస్తున్నట్లు చూసేడు. దీనిని బట్టి ఏక కణ శిలీంధ్రము (ఫంగి) రేడియోధార్మిక గుణము కలవనెను. వీరులోని ఈస్టు కణాల్ని ఫొటోగ్రాఫిక్ ఫలకానికి గురి చేసినప్పుడు మెరుపు బింబమొకటి ఏర్పడినప్పుడు అతని రేడియో ధార్మిక సిద్ధాంతము ఋజువైంది. కాకతాళీయముగా "ఈస్టు"కుగల నివారణ గుణంకూడ కనిపెట్టాడు. అతని చేతికిగల గాయానికి "ఈస్టు" కణాలు సోకినప్పుడు వెంటనే ఆగాయము మానింది తరువాత అతని భార్యకు రొమ్ముపై పుట్టకురుపు వచ్చినప్పుడు వైద్యులు ఆశలేదన్నారు. అప్పుడు "ఈస్టు" కణాలుపయోగించి భార్యప్రాణాలు నిలబెట్టాడు. ఆమె 70 ఏళ్ళకు పైగా జీవించింది. కాలగర్భములో మరుగుపడిన ఈ వైజ్ఞానిక సత్యము ఇటీవల ప్రకటింపబడినది.

శస్త్ర చికిత్సకుగాని రేడియో ధార్మిక చికిత్సకుగాని లొంగని పుట్టకురుపురకం వైద్య పరిశోధకుల్ని కలవర పెడుతుంది. రాసాయనిక చికిత్స పుట్టకురుపునేగాక ప్రక్కనున్న మంచి గుణాల్ని కూడా ఒక్కొక్కప్పుడు బాధకు గురిచేయుట పరిపాటి. ఈ బాధను తగ్గించడానికి పశ్చిమ జర్మనీ మందులసంస్థ పరిశోధనలు సాగించింది. కణగర్భంలోవుండే కేంద్రియ సంబంధమైన అమ్లము డిఎన్ ఎన్ వల్ల పుట్టకురుపు ప్రదాలు బయలు దేరుతాయన్న సూత్రంపై ఆధారంగా పరిశోధకులు చేయమొదలిడారు. ఈ ఆమ్ల చర్యలో మార్పు నియమనము చేస్తే కణ విభాగానికి నిరోధంలేక ఆరోగ్యకరంగా ఉండటానికి అవకాశము న్నది. అందుచేత కణగర్భంలో పేరుకుపోయిన ఆమ్లాన్ని నశింపచేసే జీవపదార్థాన్నొకదానిని రూపొందించాలి. అప్పుడు పుట్టకురుపు కారకకణాలు నిర్మూలింపబడతాయి.

ఒక నిర్దిష్ట జాతికి చెందిన ఈస్టు కణాలతో ప్రారంభ పరిశోధన ఆరంభమయ్యాయి. ఫలితాలుకూడ పేర్కొనదగినవి. ప్రత్యేక ద్రవంలో కృషి చేయబడ్డ పుట్టకురుపుకణాలు చుంచుల శరీరంలో ఆపాదించారు. ఈస్టు కణాలతో కలుపబడిన పుట్టకురుపుకణాలు ఎక్కించిన చుంచులలో పుట్టకురుపు రాలేదు. ఒకవేళ వచ్చినా చాలా నెమ్మదిగా వచ్చింది. ఈవిధంగా పుట్టకురుపువచ్చిన వాటికిఈస్టుఇంజక్షన్ ఇవ్వగానే పుట్టకురుపు లక్షణాలు పూర్తిగా తగ్గిపోయాయి. ఈస్టు చికిత్స చేసినవి అట్టి చికిత్స లేనివాటికంటె ఎక్కువ కాలం బ్రతికాయి. బ్రతికిఉన్న ఈస్టు కణాలనుపయోగించినప్పుడును, శస్త్రచికిత్సచేసి పుట్టకురుపు కణాలను కత్తితో తీసివేసినప్పుడును ఒకే విధమైన నివారణ ఫలితము వచ్చింది. అయితే శస్త్రచికిత్సలో మాత్రం కొన్ని శక్తిలేని జీవపదార్థాలు మిగిలిపోయేవి. అయితే ఈస్టు కణాలు దేని నాధారంగా పుట్టకురుపును నివారిస్తున్నవో ఇదమిత్థమని తెలియదు. ఈస్టు కణాల్ని రసాయనిక అంతర్నిర్మాణము పుట్టకురుపు కణాల అంతర్నిర్మాణములో మార్పు తీసుకొనివచ్చి పుట్టకురుపు పెరుగుదలను ఆపుచేయవచ్చును అనుమాత్రము నాధారంగా పరిశోధనలు సాగుచున్నవి. నిహాంగా ఈస్టులో పుష్కలముగాఉండేవిటమిను "బి"కూడ దీనికికారణం కావచ్చును వ్యాధి కారక విషబీజాలన్నిటికి నిరోధించేగుణం విటమిను "బి" కి కలదు. అందుచేతనే పుట్టకురుపు నివారణలో క్రిమిహారక మందులు వాడదంకర్దు. పశ్చిమ జర్మనీ వైద్యుల క్రొత్త నివారణోపాయం మానవాళికి మేలు చేస్తుందని నమ్మవచ్చును.

(యు. పి. యస్.)

చేనేత పారిశ్రామికుల మజూరీల పెంచాలి

జాతీయ చేనేతకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

ఏలూరు, ఏప్రిల్ 17

ప్రభుత్వ ధనంతో చేనేత పారిశ్రామికుల మజూరీలు పెంచాలని ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.కోటయ్య ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో ఈ విధంగా తెలిపారు:

"విపరీతమైన ఆహార పదార్థాల ధరలకు తట్టుకోలేక అర్ధాకలితో జీవితం గడుపుచు, తలదాచుకొనుటకు పూరిగుడిసె కూడాలేకుండా జీర్ణమలిన వసనాలతో తనకు, తన కుటుంబానికి తగినవైద్యసౌకర్యాలులేక నిత్యమూ దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తూ చేనేత పరిశ్రమకు మూలాధారమైయున్న చేనేత పారిశ్రామికుని జీవితాన్ని గురించి వారికి ఇస్తున్న కూలీలను గురించి అటు ప్రభుత్వంగాని, యిటు వాయకులుగాని ఆలోచించకపోవుట మిక్కిలి శోచనీయమైన విషయం.

దేశంలోవున్న ప్రతి పరిశ్రమలో పనిచేసేవారి మజూరీలు పెరిగినవి. విపరీతముగా పెరిగిన ఆహార పదార్థాల ధరలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం కొన్ని పరిశ్రమలలో వేతనాలు నిర్ణయించింది. విశేంద్రీకృతమైయున్న వ్యవసాయరంగంలో కూడా కూలీలకు ప్రభుత్వం యివ్వటి ఆహార పదార్థాల ధరలనుబట్టి వేతనాలు నిర్ణయించింది. కాని చేనేత పారిశ్రామికుల మజూరీల విషయమైఆలోచించకపోవుట మిక్కిలి అన్యాయము.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరము ఖర్చుపెట్టుచున్న కోట్ల కొలది రూపాయలు చేనేత పారిశ్రామికుల పోషణకు ఏ విధముగానూ వుపయోగపడుటలేదు. ప్రభుత్వము మండి ధన సహాయము రాకపోతే చేనేత పారిశ్రామికుడు ఆర్థికముగా ఎంత వెనుకబడి వున్నాడో-కోట్లకొలది రూపాయలు సహాయము వస్తున్న యీవాడు కూడా అదే స్థితిలో వున్నాడు. ప్రభుత్వము ఇచ్చే డబ్బు వస్త్రాల వుత్పత్తి, వాణ్యత, డిజైన్ల ప్రమాణము అభివృద్ధి పరచుట నూతన పరికరములు కొనుటకు వుపయోగిస్తున్నారు. ఈ పరికరముల సహాయముతో చేనేత పారిశ్రామికుడు బొమ్మల అంచులతో చీరెలు, ఉత్పాదన అంచులతో ధోవతులు, బాజాకయిన వస్త్రాలు, నవనీతము మాదిరిగా తయారుచేయగలుగుచున్నాడని ప్రభుత్వ అధికారులు, చేనేత నాయకులు చెప్పుచున్నారు.

మహబూబునగర్‌లో గ్రామీణ రోడ్డు పథకం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17

1960-61 సం॥లో మహబూబునగరము జిల్లాలో "గ్రామ ప్రణాళికలో రోడ్డు" పథకం అమలు జరిగింది. ఇందుకుగాను తే. 31-10-1961 వరకు రూ. 2,08,600లు మంజూరు చేయడం జరిగింది. ఈపథకంక్రింద 88 1/3 మైళ్ల పొడవుగల 28 రోడ్డునిర్మాణపుపనులు చేపట్టడం జరిగింది. 1960-61 సం॥లో రూ. 5,(97-88 నయాపైసలఖర్చుతో 6 ఫర్లాంగుల పొడవుగల రెండు రోడ్ల నిర్మాణం పూర్తి అయింది. 1961-62 సం॥లో కేటాయించిన రు 1,41,000ం మొత్తములోనుంచి 15 పంచాయతీ సమితులకు ఒకనిర్ణీత రేటుపైన నిధులు ఇవ్వడం జరిగింది. ఈ డబ్బు పోగా మిగిలిన రూ.48,080 లు జిల్లా పరిషత్తుకు అప్పగించడమైంది, క్లాకులకు చెందని ప్రాంతాలలో పనులు కొనసాగించుటకు యీడబ్బు ఖర్చు పెట్టబడుతుంది. ఈపనులకొరకై 31-10-1961 వరకు రూ. 2,040 లు ఖర్చు అయినాయి.

లోక సహాయక సేన శిబిరం

మహబూబునగరం జిల్లా కలెక్టరు దేవరకదరలో 7 వనంబరు లోక సహాయకసేన శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. దేవరకదర ధన్వాడ పంచాయతీ సమితుల సర్‌పంచ్‌లలో కొంత మంది ఇక్కడ శిక్షణపొందుతున్నారు.

...—

శ్రీ ముప్పన చినఅంకయ్యమృతి

పెద్దాపురం, ఏప్రిల్ 17

శ్రీ ముప్పన చినఅంకయ్య (స్వర్గీయచిన వీరాజుగారి తృతీయ కుమారుడు) ఈ నెల 10 వ తేదీ ఉదయం తమ 41వయేట స్వర్గస్థులైనారు.

వీరు పెద్దాపురం మాజీ మున్సిపల్ ఛైయిర్‌మన్ ముప్పన పెద వీరభద్రరావు సోదరులు. ప్రస్తుతము మున్సిపల్ ఛైయిర్‌మన్‌గా ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్ష మండలి ప్రెసిడెంటుగాఉన్న శ్రీ ముప్పన రామారావు పితతండ్రి కుమారుడు. వీరు లలిత కళలలో ఆభిరుచి కలిగి ఆంగ్ల సాహిత్యము ముఖ్యముగా నాటకాలు విశేషంగా చదివి, అనేక నాటకాలు రచించినారు.

భారత్ ఎమెచూర్స్ థియేటరు స్థాపించి నడిపారు. ఫిలిం రంగంలో కూడా కృషిచేశారు.

జలాల్‌పురంలో కాంగ్రెసు సలహాసంఘం

జలాల్‌పురం, ఏప్రిల్ 17

భువనగిరి తాలూకా జలాల్‌పురం గ్రామంలో నూతనముగా కాంగ్రెస్ సలహాకమిటీ ఏర్పాటై దిగువ కార్యకర్తలు ఎన్నుకొనబడినారు.

వి. ఆర్. స్వామి (అధ్యక్షులు) జి. యెల్లయ్య (ఉపాధ్యక్షులు) యస్. హెచ్. హుసేన్ (ప్ర॥ కార్యదర్శి) యం. యె. కరీము (కోశాధ్యక్షులు) దూసరి రామస్వామి పంపల యాదగిరి గజెల్లి నర్సయ్య రంగపురం నర్సయ్య దోమల పాండు గజెల్లి పెద్దయ్య నలవెల్లి మల్లయ్య (కార్యవర్గసభ్యులు)

సిద్దిపేట మున్సిఫ్‌కోరు న్యాయవాదుల సంఘం

సిద్దిపేట, ఏప్రిల్ 17

ఈనెల 12 వ తేదీన సిద్దిపేట మున్సిఫ్‌కోర్టు న్యాయవాదుల అసోసియేషన్ సమావేశంలో క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షుడు: మహబూబ్లీ ఉపాధ్యక్షుడు: నర్సింగారావు కార్యదర్శి: కె. నాగభూషణం సహాయకార్యదర్శి: వి. విశ్వనాథం కోశాధికారి: బ్రహ్మారెడ్డి మాజీ కార్యదర్శి: శ్రీ సత్యనారాయణరెడ్డి కృతజ్ఞతలు ఆల్పాహారవిందుతో సమావేశం ముగిసింది.

వయోజనులు-అక్షరాస్యత

న్యూఢిల్లీలో ఏప్రిల్ 19 నుంచి 26 వరకు గోష్ఠి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

సాంఘిక విద్యాశాఖకు చెందిన రాష్ట్రస్థాయి అధికారులు, సాంకేతిక సహకార సంఘానికి చెందిన నిపుణులు ఇక్కడ 1962 ఏప్రిల్ 19వ తేదీనుంచి 26 వరకు అక్షరాస్యతపై జరిగే గోష్ఠికోసరవుకారు. వారుఈగోష్ఠిలో వయోజనుల అక్షరాస్యతను గురించి చర్చిస్తారు.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ ప్రాతిపదిక విద్యా కేంద్రం ఈ గోష్ఠిని ఏర్పాటు చేసింది. ముప్పయిమంది ప్రతినిధులు పాల్గొనే ఈగోష్ఠిలో ఇతర విషయాలతోపాటు వయోజన అక్షరాస్యతాభివృద్ధియు వ్యవస్థీకరణ పద్ధతి, గ్రామ పట్టణ జిల్లా రాష్ట్ర స్థాయిలలో అక్షరాస్యతాభివృద్ధి సంఘాల కీర్పాటు, నిర్వహణ వంటి విషయాలు చర్చకు వస్తాయి. అంతేకాక వయోజనులు తరగతులకు వచ్చేలా ఆకర్షించడానికి, అక్షరాస్యులయిన వయోజనులు మళ్ళీ అక్షరాలను మరువకుండా చేయడానికి తీసుకోవలసిన తర్ఫీదులను గురించి, వయోజనుల విద్యాలోధనకు అవసరమయ్యే పలురకాల పరికరాలను గురించి పరిశీలించడం కూడా జరుగుతుంది.

ఇంకా ఈ గోష్ఠిలోఅక్షరాస్యతాభివృద్ధి కృషిని సమీక్షించే పద్ధతులను గురించి, ఉన్నతస్థాయిఅక్షరాస్యతాభివృద్ధిపై పరిశీలన, విద్యాలోధనాపద్ధతులలో పరిశోధన, లెక్కల సేకరణ, నివేదికల క్రోడీకరణవంటి విషయాలలో జాతీయ ప్రాతిపదిక విద్యా కేంద్రం నిర్వహించగలపాత్రనుగురించి చర్చిస్తారు.

రేపు సా॥ 2-30 కు గొప్ప ప్రారంభం

"చెంచులక్ష్మి" నిర్మాతలచే మరొక మహత్తర పౌరాణిక చిత్రం

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్ **భీష్మ**



తా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, ధూళిపాళ్ళ సీతారామశాస్త్రి, రేలంగి, డా॥ ప్రభాకర్ రెడ్డి, హర్‌నాథ్, నాగభూషణం, అంజలి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం, రేవతి, లంకాసత్యం, జగ్గారావు, ఎ. వి. సుబ్బారావు జూనియర్, సీనియర్.

సంభాషణలు: తాపి. లిరిక్స్: ఆరుద్ర. ఫొటోగ్రఫీ: రహమాన్.
సంగీతం: మాస్టర్ రాజేశ్వరరావు. నిర్మాత, దర్శకుడు: బి. ఎ. సుబ్బారావు.

అశోక్ హైద్రాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

మార్కండేయ- వరంగల్.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

18 వ సంయుక్త వారం

జగపతి పిక్చర్స్: **ఆరాధన**

కమల్ హైదరాబాద్ — జైహింద్ టాకీస్ సూర్యాపేట

2 ఆటలు: 6-0 9-30

హన్‌మాన్ - మహబూబ్‌నగర్ — ప్రభాత్ - ఖమ్మంమెట్టు

— వాణి రిలీజ్

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. Golkonda Printing Press Hyderabad A.P.

ప్రకటన

ఈ దిగువ పేర్కొన్న

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ గారి

మందులపేర్లలో మార్పు గమనించండి

క్రొత్తపేరు	పాతపేరు
అభయ రసాయనం	అభయారిష్ట
అహిఫేన రసాయనం	అహిఫేనాసవ
అర్శోహర రసాయనం	అర్శోహరారిష్ట
అశోకామృతం	అశోకారిష్ట
అశ్వగంధ రసాయనం	అశ్వగంధారిష్ట
వాసకామృతం	వాసకారిష్ట
వాతనిర్వాణ	వాతహరారిష్ట
దశమూల రసాయనం	దశమూలారిష్ట
ద్రాక్ష రసాయనం	ద్రాక్షారిష్ట
జీరక రసాయనం	జీరకాద్యారిష్ట
కర్పూర రసాయనం	కర్పూరారిష్ట
కుముద బిందు	కుముదాసవ
కుటజ రసాయనం	కుటజారిష్ట
కనకామృతం	కనకాసవ
లౌహ రసాయనం	లౌహాసవ
మృగమద రసాయనం	మృగమదాసవ
ప్రహాతికల్ప రసాయనం	ప్రహాతారిష్ట
పునర్నవ రసాయనం	పునర్నవాసవ
శ్వాసామృతం	శ్వాసారిష్ట
జీర్ణకారిన్	జీర్ణకరారిష్ట

మందుల నాణ్యతలో మార్పులేదు: పేరు మాత్రమే క్రొత్తది.

కవిరాజ్ యన్. యన్. సేన్ & కం. ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా - 1

adarts:1-62/Tel

తెలంగాణాకు డిస్ట్రిబ్యూటర్లు
మెసర్స్: చారియర్స్
6997, రాజామొదలివీధి, సికింద్రాబాద్.

మిగతా ఆంధ్రదేశానికి డిస్ట్రిబ్యూటర్స్
మెసర్స్: ఏక్మి ట్రేడ్ ఏజన్సీస్
పులిపాటి వారివీధి, విజయవాడ-1.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్

చీఫ్ టెండర్ నోటీసు

నెం. 1694/EAC తేది: 16-4-1962

దిగువ నుదాహరించిన పనికి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్‌లో రిజిస్టరయివున్న కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:-

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు స్వరూపం	కంట్రాక్టు మొత్తం	సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ లైబ్రరీలో చెల్లించవలసిన నగదు డిపాజిట్	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	పని పూర్తి చేయుటకు గడువు	టెండర్ డాక్యుమెంట్లు కొనుటకు దరఖాస్తులు పంపవలసిన తేది:	టెండర్ డాక్యుమెంట్లు ఇచ్చే తేది
1.	సీతాఫల్ మండి వద్ద బీదలవాడలో పబ్లిక్ నల్లా ఏర్పాటు,	K-2 ఫారం	రు. 8448 - 00	రు. 87 - 00	5 - 50	ఒక మాసం	19-4-62	21-4-1962
2.	రామ్‌గోపాల్ పేట వద్ద పశువుల శాలలకు నీటి కనెక్షన్ల ఏర్పాట్లు.	,,	4060 - 00	రు. 52 - 00	6 - 00	ఒకటిన్నర మాసములు	,,	,,

నోటు :- (1) అడిషనల్ కమీషనరు తరపున టెండర్లు అడిషనల్ సిటీఇంజనీర్ కి 24-4-1962 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు తీసుకోబడి, అదే రోజు సా॥ 2-0 గం॥ టెండర్లు తెరువబడును.

(2) షెడ్యూలు రేట్లతో టెండర్ ఫారములు 21-4-1962 మధ్యాహ్నం 2-0 నుండి 4-0 మధ్యన 6 వ శాలంలో చూపిన ఖరీదుచెల్లించి పొందవచ్చును. ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసుయివ్వబడదు. యీ పైకమును హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ లైబ్రరీలో నగదుచెల్లించవలెను.

(3) ఇంతకుముందు అందజేయనియెడల టెండరువెంట ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు జతపరుచవలెను

(4) ఈ పనిని మచ్చామి వివరణాత్మకమైన స్టాండర్డు స్పెసిఫికేషన్ ప్రకారం నిర్వహించవలెను.

అడిషనల్ సిటీ ఇంజనీర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాద్ డివిజన్.